





# ప్రజా జ్యోతి

ప్రతిలక్షరం - ప్రజల కోసం

## వరంగల్

బుధవారం 25 సెప్టెంబర్ 2024

హన్మకొండ-భూపాలపల్లి-ములుగు-మహబూబాబాద్-జనగాం




# కొనుగోళ్లకు సన్నద్ధం!

- వానాకాలం వడ్ల సేకరణకు ప్రణాళిక
- జిల్లాలో 180 కేంద్రాల ఏర్పాటు చేసే యోచనలో అధికారులు
- 2.05 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లకు అంచనా

**జనగామ**

జిల్లాలో వానాకాలం వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి అధికారులు కసరత్తు పూర్తిచేశారు. జిల్లావ్యాప్తంగా ఈ సీజన్‌లో దిగుబడి అయ్యే ధాన్యం, సేకరణ కేంద్రాల ద్వారా కొనుగోలు చేసే ధాన్యం, అందుకు తగ్గ ఏర్పాట్లకు సంబంధించిన యాక్షన్ ప్లాన్‌ను అధికారులు ఇటీవల సిద్ధం చేసుకున్నారు. మరో 15 రోజుల నుంచి వానాకాలం వరి ?కోతలు ఊపందు కోనున్నందున అందుకు సంబంధించిన ఏర్పాట్లలో అధికారులు నిమగ్నం అయ్యారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, కేంద్రాల్లో అవసరమైన వసతుల కల్పన, నిర్వాహకులకు శిక్షణ వంటి అంశాలపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. వానాకాలం సీజన్ ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు సజావుగా సాగేలా అధికారులు ప్లాన్ చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా మరో పది, పదిహేను రోజుల్లో వరి కోతలు ప్రారంభం అవుతుండడంతో కొనుగోలు ప్రక్రియను మొదలు పెట్టాలని యంత్రాంగం నిర్ణయించింది. జిల్లాలో గత వానాకాలం వచ్చిన దిగుబడి, సేకరణను బట్టి ఈ ఏడాది దిగుబడిని అంచనా వేసుకొని అందుకు తగ్గట్లుగా కొనుగోళ్ల కోసం ఏర్పాట్లు చేశారు. వానాకాలం వడ్ల కొనుగోలు కోసం జిల్లావ్యాప్తంగా 180 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. జిల్లాలోని 12 మండలాల పరిధిలో ఐకేపీ ఆధ్వర్యంలో 94, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 84, మార్కెటింగ్ శాఖ -మిగతా2లో

# ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా కౌన్సెలింగ్ మెరిట్ లిస్ట్ రేపే విడుదల..

**వరంగల్**

ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా కౌన్సెలింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల ప్రొవిజినల్ మెరిట్ లిస్టును విడుదల చేయనున్నట్లు కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ కరుణాకర్ రెడ్డి వెల్లడించారు. బుధవారం ఉదయం మెరిట్ లిస్టును విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. గురువారం తుది మెరిట్ లిస్టు విడుదల చేస్తామని వీసీ వెల్లడించారు. అదే రోజు(గురువారం) నుంచి వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు. కన్వీనర్ కోటా కౌన్సెలింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు, వెబ్ ఆప్షన్ల నమోదుకు సిద్ధంగా ఉండాలని కరుణాకర్ రెడ్డి సూచించారు. గత సంవత్సరానికి సంబంధించిన కాలేజీల వారీ సీట్ల అలాట్‌మెంట్ వివరాలు యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని ఆయన చెప్పారు. వాటిని పరిశీలించి వెబ్ ఆప్షన్ల కోసం ముందే కాలేజీల జాబితాను సిద్ధం -మిగతా2లో



## కొనుగోళ్లకు సన్నద్ధం!

-మొదటి పేజి తరువాయి

ఆధ్వర్యంలో 2 కేంద్రాలను తెరవనున్నారు. గత ఏడాది వానాకాలం సీజన్‌లో 177 కేంద్రాలను ఏర్పాటు చేయగా ఈ ఏడాది 180 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ ఏడాది వానాకాలం సీజన్‌లో 2.10 లక్ష ఎకరాల్లో వరి సాగు అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కానీ ఈ సీజన్‌లో వరి సాగు విస్తీర్ణం కొంత మేర తగ్గింది. సాగు సమయంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతో సాగుకు రైతులు పెద్దగా ముందుకు రాలేదు. దీంతో ఈ సీజన్‌లో కేవలం 1.50 లక్షల ఎకరాలకే వరి సాగు పరిమితమైనట్లు అధికారులు చెబుతున్నారు. కాగా.. ఈ సీజన్‌లో మొత్తంగా 4.74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అధికారులు అంచనా వేశారు. ఇందులో 3.29 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డురకం, 1.45 లక్షల మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం వస్తుందని భావిస్తున్నారు. కాగా.. ఇందులో 2.05 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేస్తున్నారు. సన్నరకం ధాన్యాన్ని బియ్యం చేసి అమ్ముకునేందుకు రైతులు మొగ్గు చూపే అవకాశం ఉంది. దీంతో కొనుగోలు కేంద్రాలకు సన్నరకం ధాన్యం వచ్చే అవకాశం తక్కువేనని అధికారులు భావిస్తున్నారు. కాగా.. ఈ సీజన్ నుంచి సన్నరకం ధాన్యానికి రూ. 500 బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో రైతులు సన్నరకం ధాన్యాన్ని కేంద్రాల్లో అమ్ముకుంటారా.. మరాడించి బియ్యంగా మార్చి అమ్ముకుంటారా అన్నది చూడాలి.

### 51.27 లక్షల గన్నీ సంచులు అవసరం

ధాన్యం కొనుగోలు కోసం 51.27 లక్షల గన్నీ సంచులు అవసరం అవుతాయని అధికారులు అంచనా వేశారు. ఇందులో పాత గన్నీలు 23.58 లక్షలు కాగా కొత్తగా 27.68 లక్షల గన్నీలు అవసరం అవుతాయని భావిస్తున్నారు. కాగా.. ప్రస్తుతం 9.32 లక్షల గన్నీలు మార్కెటింగ్ శాఖ వద్ద అందుబాటులో ఉండగా మిల్లర్ల వద్ద ఉన్న మరో 41.94 లక్షల గన్నీలను తెప్పించనున్నా రు. దీనితో పాటు ధాన్యం కొనుగోలుకు 5400 టార్పాలిన్లు, 360 మాయిశ్చర్ మిషన్లు, 360 ఎలక్ట్రానిక్ కాంటాలు, 360 ప్యాడీ క్లీనర్లు అవసరం అవుతాయని అంచనా వేశారు.

### దసరా తర్వాత కేంద్రాల ప్రారంభం

జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను దసరా తర్వాత ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నా రు. జిల్లాలో పలుచోట్ల ఎడగారు పంట కోతలు జరుగుతున్నాయి. ఈ ధాన్యాన్ని మార్కెట్లలో, మిల్లర్ల వద్ద రైతులు అమ్ముకుంటున్నారు. జిల్లా మొత్తంగా ఎడగారు ధాన్యం సుమారు 15 వేల మెట్రిక్ టన్ను లు దిగుబడి వస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఈ కోతలు మరో పది రోజుల్లో పూర్తి కాగా.. ఆ తర్వాత వానాకాలం కోతలు ప్రారంభం కానున్నాయి. దసరా తర్వాత కోతలు ఊపందుకోనున్నాయి. దీంతో దసరా పండగ తర్వాత కేంద్రాలను తెరవాలని అధికారులు ఆలోచనలో ఉన్నారు.

### సజావుగా ధాన్యం కొనుగోళ్లు

– రోహిత్‌సింగ్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) కలెక్టర్, జనగామ

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశాలతో జిల్లాలో వానాకాలం వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ప్రణాళికను సిద్ధం చేశాం. ఈ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోళ్లు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నాం. జిల్లాలోని 12 మండలాల పరిధిలో 180 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించాం. కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ ఇచ్చి దసరా తర్వాత కేంద్రాలను తెరవాలని భావిస్తున్నాం.

## రైతులు రుణమాఫీ కోసం

# సెల్ఫీల నిరసన

**మెదక్ :** రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. సగం మంది రైతులకు కూడా కాంగ్రెస్ సర్కారు రుణమాఫీ చేయలేదంటూ రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికే వైవిధ్యంగా పలుమార్లు ఆందోళనలు చేపట్టిన రైతులు తాజాగా 'సెల్ఫీ ఫర్ రుణమాఫీ' పేరుతో వినూత్న ఉద్యమం చేపట్టారు. ఇందులో భాగంగా ఆదివారం సోషల్ మీడియా ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపేందుకు వీలుగా సెల్ఫీ వీడియోలు తీసుకుని పంపుతున్నారు. రైతులంతా ఒక్కచోట చేరి 'సెల్ఫీ ఫర్ రుణమాఫీ' వీడియోలు తీసి ట్విట్టర్, ఫేస్‌బుక్ తదితర సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా సీఎంవోకు పంపే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలోనే ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోనీ ముఖరా (కే) గ్రామంలోనీ రుణమాఫీ కానీ రైతులు పంట పొలాల్లో వినూత్న నిరసన చేపట్టారు. రెండు లక్షలకు మించి బకాయిలు ఉన్న రుణాలను వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేస్తు పంట పొలాల్లో పట్టా పాస్ పుస్తకాలతో సెల్ఫీలు దిగి ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించారు. రెండు లక్షలకు పైగా ఉన్న రైతు రుణాలను వెంటనే మాఫీ చేయాలనీ, రైతు భరోసా డబ్బులను వెంటనే రైతుల అకౌంట్లలో జమ చేయాలనీ డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయాలని, రైతులకు వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులంతా కలిసి సెక్రటేరియట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో కూడా రుణమాఫీ కానీ రైతులు.. "సెల్ఫీ ఫర్ రుణమాఫీ" అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆదివారం ధర్మారం గ్రామంలోని రైతులు అందరూ కలిసి ఒకచోట చేరి "సెల్ఫీ ఫర్ రుణమాఫీ" వీడియోలు తీసి సీఎంవోకు చేరేలా ఫేస్ బుక్, ట్విట్టర్ తదితర సోషల్ మీడియా మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు, నాయకులు మాట్లాడుతూ.. రుణ మాఫీ కానీ రైతులు ఎంత మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. వారి వేదనను కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలిపేందుకే ఈ డిజిటల్ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. రుణ మాఫీ చేసిన అని జబ్బలు చరుచుకుంటున్న ముఖ్యమంత్రికి.. రైతులు గట్టి జవాబు చెబుతూ.. సెల్ఫీ వీడియోలు తీసి పంపారని తెలిపారు.

### ధర్మారంలోనే 300 రైతులు

సిద్ధిపేట జిల్లాలోని ఒక్క ధర్మారం గ్రామంలోనే 300 మంది రైతులు సీఎం రేవంత్ రెడ్డికి సెల్ఫీ వీడియోలు తీసి పంపారు. రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేశామని అసత్య ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ కు.. రుణమాఫీ కానీ రైతుల సెల్ఫీ వీడియోలే గుణపాఠం చెబుతాయని నాయకులు హెచ్చరిస్తున్నారు.సీఎం, మంత్రులు వందశాతం రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకోవడం తప్పితే.. సగం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదంటూ వారు ఆరోపించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి అలోచించి అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీఎం రేవంత్ ని రైతులు సెల్ఫీ వీడియోల ద్వారా డిజిటల్ ర్యాగింగ్ చేస్తారంటూ హెచ్చరించారు. రుణమాఫీ చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ సెల్ఫీ వీడియో ఉద్యమం లేపడం ఖాయం అన్నారు.

## ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా కౌన్సెలింగ్ మెరిట్ లిస్ట్ రేపే విడుదల..

-మొదటి పేజి తరువాయి

చేసుకుంటే, ఆప్షన్ల నమోదు ప్రక్రియ సులభం అవుతుందని వీసీ కరుణాకర్ రెడ్డి విద్యార్థులకు తెలిపారు.

సుప్రీంకోర్టుకు చేరిన వివాదం..

తెలంగాణ రాష్ట్రంలో ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల భర్తీకి రంగం సిద్ధమైంది. కౌన్సెలింగ్ ప్రక్రియకు సుప్రీంకోర్టు అనుమతి ఇవ్వడంతో కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం చర్యలు చేపట్టింది. తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ జారీ చేసిన జీవో 33పై 135మంది విద్యార్థులు ఇటీవల హైకోర్టును ఆశ్రయించారు. మెడికల్ కళాశాలల్లో ప్రవేశాలకు సంబంధించి స్థానికత విషయమై వారు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు స్థానికతపై మార్గదర్శకాలను రూపొందించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తీర్పునిచ్చింది. దీనిపై రేవంత్ రెడ్డి సర్కార్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టిన ధర్మాసనం హైకోర్టు తీర్పుపై తాత్కాలిక స్టే ఇస్తూ 135మంది కౌన్సెలింగ్‌కు అనుమతిస్తూ గత శుక్రవారం తీర్పునిచ్చింది. దీంతో సీట్ల భర్తీ ప్రక్రియ ప్రారంభమైంది.

### మొత్తం సీట్లు ఇవే..

తెలంగాణలో 34 ప్రభుత్వ, 30 ప్రైవేటు వైద్య కళాశాలలు ఉన్నాయి. వాటిలో కన్వీనర్ కోటాలో 5,798సీట్లు ఉండగా.. మేనేజ్‌మెంట్ కోటాలో 1,955ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయి. ఇప్పటికే మేనేజ్‌మెంట్ సీట్లకు 6,468మంది, కన్వీనర్ కోటా సీట్లకు 17,654మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీటితోపాటు కోర్టును ఆశ్రయించిన 135మంది అడ్మిషన్లకు పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. రాష్ట్రంలో ఇప్పటికే జాతీయ కోటా కింద ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 647సీట్లు భర్తీ అయ్యాయి. ఈ ఏడాది నీట్–యూజీ పరీక్షను 77,849మంది రాయగా వారిలో 47,356మంది అర్హత సాధించారు. రాష్ట్రంలో కొత్తగా మరో 8 ప్రభుత్వ వైద్య కళాశాలలు అందుబాటులోకి రావడంతో 400సీట్లు అదనంగా పెరిగాయి.

# మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసిన కాలనీవాసులు



భీమదేవరపల్లి సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :

...హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బీసీ కాలనీకి రోడ్డు నిర్మాణం కోసం నిధులు కేటాయించడం సంతోషంగా ఉందని ఎన్ ఎస్ యు ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల చింటూ అన్నారు. మండలంలో రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ముల్కనూర్ స్టేట్ బ్యాంక్ నుండి కొత్తపల్లి ఎక్స్ రోడ్డు వరకు రోడ్డు నిర్మాణానికి రూ.1 కోటి 35 లక్షలు నిధులు మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మండలంలో నూతన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టలేదని ఆరోపించారు. ఎన్నో సంవత్సరాలుగా బీసీ కాలనీకి రోడ్డు లేక అవస్థలు ఎదుర్కొన్నామని, గత ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు సైతం చేపట్టామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తమ కాలనీవాసుల కష్టాలను గుర్తించి స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని నిధులు కేటాయించారని, అందుకు కాలనీవాసుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మేలుకొలుపు యాత్రను విజయవంతం చేయండి.

**- మాదిగలకు12శాతం రిజర్వేషన్ కోసం డిమాండ్.**

వెంకటాపురం సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :



ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో మంగళవారం మాదిగ జేఏసీ మండల అధ్యక్షులు తోకల.అంజి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా ములుగు జిల్లా ఉపాధ్యక్షులు.యాసం.రమేష్ పాల్గొని మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు12 శాతం రిజర్వేషన్ కావాలనే డిమాండ్ తో తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమకారుడు,తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మొట్టమొదటి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్,మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు పిడమర్తి.రవి చేపట్టిన మాదిగల మేలుకొలుపు యాత్ర ఈనెల 29న ములుగు జిల్లా కేంద్రంలో జరుగుతుంది.మాదిగలందరూ ముఖ్యంగా వెంకటాపురం,వాజేడు మండలంలోని మాదిగ యువత పెద్ద ఎత్తున మేలుకొలుపు యాత్రలో పాల్గొని 12శాతం రిజర్వేషన్ సాధించడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కార్యదర్శి.యాసం.శ్రీను,మండల కార్యదర్శి చెన్నం.గౌతమ్, నరసింహారావు.తేజ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు నిరసనగా ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన

వరంగల్ సిటీ, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):

అమెరికా దేశ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ భారతదేశ ప్రతిష్టను దిగజార్చే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా వరంగల్ బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నగరంలోని కాశీబుగ్గ అంబేద్కర్ జంక్షన్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. మంగళవారం ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఆదేశాల మేరకు ఎస్సీ మోర్చా జిల్లా మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు ఆధ్వర్యంలో కాశీబుగ్గ జంక్షన్ లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, వరంగల్ జిల్లా ప్రభారి బన్న ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అమెరికా పర్యటనలో భాగంగా భారతదేశ బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్లు తమ గవర్నమెంటు వచ్చాక రద్దు చేస్తామని దేశ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా మాట్లాడిన కారణంగా భారతదేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన



కార్యదర్శి ఉసిల్ల దయాకర్, జిల్లా ఉపాధ్యక్షులు పోలేపాక జనార్ధన్, జిలకర వీరస్వామి, దామెర, సదానందం, మైదం వీరస్వామి, జన్ను రవి, సీనియర్ నాయకులు జన్ను ఆరోగ్యం, దండు చక్రపాణి ,తగరపు వీరస్వామి, జన్ను కుమార్, మైదం సుదర్శన్, కార్యదర్శులు మారుమూల ప్రవీణ్, మంతెన అనిత, పోలేపాక నవీన్, బొట్ల వినయ్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రహిత సమాజం కోసం 60 రోజుల అవగాహన సదస్సులు




**- వరంగల్ డిఎంహెచ్ఓ డా. కే వెంకటరమణ**

వరంగల్ సిటీ, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):

పొగాకు రహిత సమాజం కోసం 60 రోజుల పాటు అన్ని పాఠశాలలు, కళాశాలలో యువతకు టొబాకో పైన అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కే వెంకటరమణ తెలిపారు. మంగళవారం నగరంలోని ఏవివి జూనియర్ కళాశాలలో డా.వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లా టొబాకో నియంత్రణ అధికారి డా. గోపాల్ రావు మరియు సిబ్బందిచే ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. టొబాకో వాడడం, పీల్చడం వలన వివిధ రకాలైన క్యాన్సర్ వ్యాధులు గొంతు క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, పెద్ద పేగు క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, చర్మ క్యాన్సర్ మొదలగు వాటికి గురి అయ్యి అనారోగ్యం పాలై ఆర్థికంగా నష్టపోయి సమాజ అభివృద్ధిలో పాలు పంచుకోకుండా యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపినారు.



పొగాకు ఉత్పత్తులు లేకుండా ఉండాలంటే పొగాకును వాడకుండా ప్రజలలో చైతన్యం తేవాలని కోరినారు. విద్యార్థులు పొగాకు ఉత్పత్తుల పైన స్పందించి అడిగిన ప్రశ్నలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. జిల్లా పొగాకు నియంత్రణ అధికారి తన టీం ద్వారా జన సమూహము ఉన్న వద్ద ఎవరైనా సిగరెట్లు దాగిన, పొగాకు ఉత్పత్తులు వాడిన వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వారికి జరిమానా మరియు జైలు శిక్ష విధించే అవకాశం ఉన్నది. కాబట్టి ప్రజలు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండి వాటిని వాడకుండా ఉండి ఇతరులకు హాని కలిగించకుండా ఉండాలని తెలిపినారు. చివరగా డిప్యూటీ డెమో అనిల్ కుమార్ టొబాకో రహిత సమాజం కొరకు ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమంలో ఏవివి కళాశాల ప్రిన్సిపల్ భూపేందర్ రెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాసరావు ,ఎన్ సి డి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్ ప్రకాశ్ రెడ్డి, సోమేశ్వర్ ,నర్మదా లక్ష్మి, పద్మ, రాజేష్ ఖన్నా మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సహజ వనరులను లూటీ చేస్తున్న పట్టించుకోని అధికారులు

టేకుమట్ల సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి న్యూస్ :

టేకుమట్ల,చిట్యాల మండలాలల్లోఅక్రమ దందాసహజ వనరులను లూటీ చేస్తున్న పట్టించుకొని అధికారులను సస్పెండ్ చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల,టేకుమట్ల మండలాల్లో ఉన్నటువంటి టేకులబోడు, కంపబోడు,జొన్నల రాశి బోడు,నవోపేట శివారులోని జొన్నలరాశి బోర్డు లో గల సర్వేనెంబర్ 257 లో ప్రభుత్వ భూమి 18 ఎకరాలు అలాగే 236 బై ఏ లోఎనిమిది ఎకరాలు,276మూడు ఎకరాలు,237 బై ఏ 12 ఎకరాలు,276 బై వన్ లోమూడు ఎకరాలు278లో 23 ఎకరాల భూమిని మొత్తం 68 ఎకరాలు భూమిని ఎవరెస్ట్ మైనింగ్ పేరిట అక్రమంగా ఆక్రమించుకొని గత ప్రభుత్వంలో ధరణి వ్యవస్థలో నమోదు చేసుకుని కోట్లాది రూపాయల మోరాన్ని మట్టిని ఎలాంటి శ్రమ లేకుండా పెట్టుబడి లేకుండా అక్రమంగా.. దోసకపోతున్నారు తక్షణమే సర్వే నిర్వహించి ఈ గుట్టను కాపాడాలని జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేస్తున్నాం.ఇందు నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ పేరట.. పేరు నమోదు చేసుకొని 284 బై ఏ లో 10 ఎకరాలు, 285బై బిలో నాలుగుఎకరాలు,286 బైబిలో నాలుగు ఎకరాలు,286 బై బిలో ఎకరాలు.. 286 బైబి లో ఎనిమిదిఎకరాలు, 286బై ఏలో 10 ఎకరాలు, 287బైఏలో 21ఎకరాలు మొత్తం 57ఎకరాలు, ఆక్రమించుకొని కోట్లాది రూపాయలు విలువ చేసే ఎర్ర



మట్టినితరలిస్తున్నారు.వీళ్లకుసహకరిస్తున్నమైనింగ్ అధికారులను,రెవిన్యూ అధికారులనుసస్పెండ్ చేయాలనిడిమాండ్ చేస్తా ఉన్నాం. కానీ జరగడం లేదు రెండు మండలాల్లో చలివాగు పరివాహప్రాంతాల్లో ఉన్నటువంటి ఇసుకనుఅక్రమంగా తరలిస్తున్నారు.ఇలా రోజురోజుకు సహజ వనరులు తరిగిపోతున్నాయి.ఈఅక్రమదందనుఆపాలనిసమగ్రసర్వేనిర్వహించి.ఈవ ఖాడు గుట్టలను కాపాడాలని పశువులకుమేత కూడాదొరకనిపరిస్థితి దాపురించిందని ఆవేదనవ్యక్తం చేస్తున్నాం తక్షణమే చర్యలు చేపట్టాలనిఅక్రమ దందాను అరికట్టాలని డిమాండ్ చేస్తాఉన్నాం పార్టీ ఆధ్వర్యంలో జెండాలు పాతుతాము ఈ ప్రాంతంలోఉన్న నిరుద్యోగయువతీ, యువకుల కోసం పరిశ్రమలు నెలకొల్పాలని అనితెలియజేస్తున్నాను.ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని విజ్ఞప్తి చేస్తాఉన్నాం.

# మంచినీళ్ల చెరువు ను సందర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.

**రాయపర్తి మండలం సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి :**

రాయపర్తి మండలం కేంద్రంలోని పౌల్ట్రీ ఫార్మ్ నుండి వచ్చే విష వ్యర్ధాల గురించి ఆరా తీసిన ఎం.ఎల్. ఎ . పాలకుర్తి శాసన సభ్యురాలు హనుమాండ్ల యశస్విని రెడ్డి మాజీ మంత్రి తమ్ముడు యొక్క పౌల్ట్రీ ఫార్మ్ నుండి వచ్చే విష వ్యర్ధాల గురించి, ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు మత్స్యకారులు గ్రామ ప్రజలు వివరించారు.రాయపర్తి మండలంలోని గ్రామ ప్రజలు తాగే మంచినీళ్ల చెరువు దగ్గర, పౌల్ట్రీ ఫార్మ్ నుండి అనేక రకాల వ్యర్ధాలను, చెరువులోకి విడుదల చేస్తున్నారు. వ్యర్ధాల విష ప్రభావం వల్ల మంచినీరు తాగుతున్న గ్రామ ప్రజలు, జంతువులు, చేపలు అనేక వ్యాధుల బారిన పడుతున్నాయన్నారు. గ్రామ ప్రజలు, యువత ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన గత ప్రభుత్వంలో ప్రయోజనం శూన్యం. శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి దృష్టికి స్థానిక మండల నాయకులు విషయం తీసుకు రాగానే , మంచినీటి చెరువును సందర్శించి, వెంటనే స్పందించి



అక్కడికక్కడే అధికారులతో ఫోన్లో మాట్లాడి, పూర్తిస్థాయి సమాచారం నాకు తెలియజేయవలసిందిగా ఆదేశించడం జరిగింది . అలాగే రాయపర్తి నుండి తిరుమలాయపల్లి కి అసంపూర్ణంగా ఉన్న 1 కి.మి బీట్ రోడ్డును వేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయకు పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి మండల ముఖ్య నాయకులు , మత్స్యకారులు పాల్గొన్నారు.

# భవిష్యత్ బీజేపీదే..సభ్యత్వ నమోదుకు భారీ స్పందన..!





**-2028లో రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం**

**-బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

**వరంగల్,సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి):**

దేశానికి రక్ష బీజేపీ పార్టీ అని,రానున్న స్థానిక సంస్థలు,కార్పొరేషన్ ఎన్నికలలో బిజెపి సత్తా చాటడానికి,అలాగే రాష్ట్రంలో 2028లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు.మంగళవారం రోజున దేశయిపేట్ డాక్టర్స్ కాలనీ,స్నేహ నగర్, LBనగర్,బ్యాంక్ కాలనీ,మగ్రి వెంకటయ్య కాలనీ,కొత్తవాడ మార్కండేయ వీధి,పేరుకవాడ,ఉర్సు కుమ్మరివాడలలో సభ్యత్వ నమోదులు చేపట్టారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ..ప్రతి బూత్‌లో 200 పైగా మందితో సభ్యత్వ నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ సహా ప్రముఖ్ కాసు శిల్ప,రాష్ట్ర నాయకులు ఎర్రగోళ్ళ శ్రీనివాస్,భైరి మురళి కృష్ణ,బిజెపి జిల్లా నాయకులు మాచర్ల దీన్ దయాళ్,పెద్ది నవీన్ కుమార్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు,జిల్లా కార్యదర్శి గోకె వెంకటేష్,డివిజన్ అధ్యక్షులు విప్ప సుధాకర్,జన్ను సుబ్రహ్మణ్యం,సమ్మెట శ్రీనాథ్,తోట సురేష్,ముద్దసాని కృష్ణ,ఆకుతోట రాజు,కొంతాం సంగీత్,సిద్దోజి శీను,ముంద్రాతి వెంకటేశ్వర్లు,గుండ ప్రభాకర్,ముత్తినేని శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# జీఓ 25 ను వెంటనే ఉప సంహరించాలి

**తొర్రూరు, సెప్టెంబర్ 24 ( ప్రజా జ్యోతి ) :**



జీ ఓ 25 ఉత్తర్వులను సవరించాలని తొర్రూర్ మండలంలోని ఉపాధ్యాయులు మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పీ ఆర్ టీ యు తొర్రూర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జినుగ విప్లవ్ రెడ్డి, పులి ముత్తిలింగం మాట్లాడుతూఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఉత్తర్వులు జీ ఓ పూర్తిగా అశాస్త్రీయంగా ఉన్నవన్నారు. ఈ ఉత్తర్వుల అమలువల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గుణాత్మక విద్యను పెంపొందించాలనే లక్ష్యం నెరవేరుటకు ఆటంకంగా ఉన్నది. 90 మంది విద్యార్థులు 5 తరగతులకు కేవలం ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే ఒకరోజులో 18 సబ్జెక్టు బోధించడం, కనీస అభ్యసన సామర్థ్యాల సాధన కార్యక్రమానికి సంబంధించి రిపోర్టులు తయారుచేయడం సాధ్యం కాదు.ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు బోధించేలా ఉపాధ్యాయులను నియమించాలి.ప్రస్తుతం రాష్ట్రంలో ప్రాథమికస్థాయిలో జిల్లాలవారీగా ఉపాధ్యాయుల సంఖ్య మరియు విద్యార్థుల సంఖ్య నిష్పత్తికి అనుగుణంగా మాత్రమే ఉపాధ్యాయుల సేవలను మరింత సమర్ధవంతంగావినియోగించుకునే విధంగా ఉత్తర్వులను సవరిస్తూ తగు చర్యలు తీసుకోగలరని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాకూబ్ రెడ్డి, సంపత్, ఉప్పలయ్య, రాకేష్, యాకయ్య, రవీందర్,రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

# 26,27,28 తేదీలో విద్యార్థులు క్రీడలలో పాల్గొనాలి



**టేకుమట్లసెప్టెంబర్24 ప్రజాజ్యోతిన్యూస్ :**

మండలలెవెల్‌స్కూల్‌గేమ్స్‌ఫెడరేషన్‌ఆధ్వర్యంలో అండర్14,అండర్17 విభాగాలలోకబడ్డీ,ఖోఖో,వాలీబాల్ క్రీడాపోటీల టోర్నమెంట్ నిర్వహణ మరియుమండలస్థాయిజట్లఎంపికటేకుమట్లజిల్లాపరిషత్‌ఉన్నతపాఠశాలలో26,27,28 తేదీ రోజులలో ఉంటాయని మండలంలోని అన్ని ప్రభుత్వపాఠశాలల బాలబాలికలు ఆటల పోటీలలో పాల్గొనాలని టేకుమట్లమండలఎస్ జి ఎఫ్ క్రీడల చైర్ పర్సన్ (ఎంఈవో ) కొడెపాక రఘుపతి తెలిపారు. క్రీడలనిర్వహణకు సంబంధించిన కోఆర్డినేషన్ మీటింగ్ టేకుమట్ల పి జి హెచ్ ఎం సుధాకర్ ఆధ్వర్యంలో ఈ క్రీడల మండలకన్వీనర్ సంగినేనిపృథ్వీరాజ్, (పీడీ)గరిమిళ్ళపల్లి, స్థానిక టేకుమట్ల(పీడీ)సిహెచ్‌ఆనంద్,సుమత(పీడీ)వెలిశాల,రజిత(పిఇటి)కేజీబీవీ పాల్గొని నిర్వహించారు.

# పిడుగు పడి వృద్ధుడు మృతి



**కొత్తగూడ సెప్టెంబర్24(ప్రజాజ్యోతి):**

మహబుబాబాద్ జిల్లా :కొత్తగూడ మండలం బత్తులపల్లి గ్రామానికి చెందిన దుర్గం లక్ష్మయ్య (65) అనే రైతు గ్రామ శివారు లోని మొక్కజొన్న పంట చేను కాపలాకు వెళ్ళాడు వర్షం వస్తుందని ఇంటికీ తిరిగి వస్తుండగా పిడుగు పడి మృతి చెందాడు.

# ప్రతి పోలింగ్ బూత్ లో 200 సభ్యత్వాలు చేయాలి

**-జిల్లా కార్యదర్శి మొల్గురి శ్రీనివాస్**

**సంగెం,సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి) :**

దేశం సంపూర్ణంగా అబివృద్ధి చేందలంటే బిజెపి లో చేరాలని బీజేపీ పార్టీవరంగల్‌జిల్లాకార్యదర్శి మొల్గురి శ్రీనివాస్ అన్నారు.మంగళవారం రోజునమండలంలోనిముమ్మిడివరం,ఏల్గూర్‌స్టేషన్,కోత్తగూడెం,గ్రామాల్లోసభ్యత్వనమోదుకార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మొలుగూరి శ్రీనివాస్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ భారతదేశ అభివృద్ధి కోరుకొని భారతీయ జనతా పార్టీలో చేరాలని ప్రతి పోలింగ్ బూత్ లో 200 సభ్యత్వాలు చేయాలని అన్నారు.2047 వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధానమంత్రి అభివృద్ధి చెందినదేశంగా చేయాలనె లక్ష్యంతో మోడీ పనిచేస్తున్నారని,బిజెపితోనే దేశ అభివృద్ధి సాధ్యపడుతుందని,దేశ రక్షణ కోసం బిజెపి పార్టీలో చేరండని,సభ్యత్వం నమోదు కోసం 8800002024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చి సభ్యత్వం పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో లక్క శ్రీనివాస్ సతీష్ పరికీ స్వామి వాసం సురేష్,వద్దె దేవేందర్ రెడ్డి రోట్టె రాంబాబు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి భరోసా



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన సుదమల్ల సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు.వారి కుటుంబానికి ములుగు కాంగ్రెస్ పార్టీ ములుగు టౌన్ ప్రెసిడెంట్ చింతనిప్పుల బిక్షపతి 25 కేజీల బియ్యం ఇచ్చి బాధిత కుటుంబాన్ని ఓదార్చి సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు టౌన్ వైస్ ప్రెసిడెంట్ బోడ సతీష్, సృజన్,అనిల్,కృష్ణ,ఉల్లే రావు సంపత్,ఎర్రల రఘు, గన్నేరుల వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాతరుణి సేవలు అభినందనీయం

**తొర్రూరు, సెప్టెంబర్ 24 ( ప్రజా జ్యోతి ) :**



లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి సేవలు అభినందనీయమని మాటేడు జడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ అన్నారు. మంగళవారం లయన్ పెరుమండ్ల రమేష్-స్వాతి దంపతుల కుమార్తె ఆశ్రిత గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా తరుణి అధ్యక్షురాలు లయన్ మాధవ పెద్ది వాణి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని మాటేడు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు టై,బెల్ట్ ఎన్ఎంఎంఎస్ నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజల అవసరం మేరకు సేవలు అందించేలా లయన్స్ సేవా తరుణి సంస్థ పనిచేస్తున్నారని,ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను ఆదుకునేందుకు సంస్థలు ముందుకు వచ్చి,పేద విద్యార్థుల అభివృద్ధికి తోడ్పాటు అందించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ డబ్ల్యూసి డాక్టర్ వేలూరి శారద,క్లబ్ జోన్ చైర్ పర్సన్ రేవూరి శ్రీదేవి,క్లబ్ కార్యదర్శి ఆమంచి రాధిక, కోశాధికారి గాదే మనీ,డిసి శైలజ,లయన్ ఉమాదేవి, లయన్ రజిని, లయన్ సంధ్యారాణి,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, హేమలత, ఎల్లాగౌడ్, సంజయ్ కుమార్, శోభా, సునీత తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**మరిపెడ,సెప్టెంబర్24 (ప్రజా జ్యోతి)**

శాలివాహన చారిటబుల్ ట్రస్ట్,హైదరాబాద్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ను మరిపెడ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీ దోమకొండ శ్రీశైలం గారికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మరిపెడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు మరియు సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్ బయగాని, ఉపాధ్యాయ బృందం శ్రీశైలం సార్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధనా చారి, దేవుల, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, రమేష్ రెడ్డి, లెనిన్, శౌరి, ప్రసాదరావు, సారయ్య, జహేదా బేగం, సురేష్, బాబూరావు, రాజకుమారి, సుధా, మంజుశ్రీ, పద్మ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల గుడిసెలు తొలగించడం సరైంది కాదు

- గుడిసెలు వేసుకున్న జర్నలిస్టులకు వెంటనే పట్టాలివ్వాలి
- రామప్ప జర్నలిస్టు సొసైటీ అధ్యక్షుడు బేతి సతీష్
- పాలంపేటలో రహదారిపై జర్నలిస్టుల ధర్నా
- సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని తహశీల్దార్ ఎస్సై హామీ..

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టుల గుడిసెలను రెవెన్యూ అధికారులు తొలగించడం సరైంది కాదని రామప్ప జర్నలిస్టు సొసైటీ అధ్యక్షుడు బేతి సతీష్ అన్నారు.ములుగు జిల్లా వెంకటాపూర్ మండల జర్నలిస్టులు పాలంపేట గ్రామంలోని ప్రభుత్వ భూమిలో గత పది నెలల క్రితం గుడిసెలు వేసుకున్నారు.ఇదే అంశంపై పలుమార్లు మంత్రి సీతక్క తో సహా కలెక్టర్,తహశీల్దార్ కు వినతిపత్రం అందించడం జరిగింది.జర్నలిస్టుల వినతికి స్పందించిన మంత్రి సీతక్క పలుమార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళింది. కాగా,మంగళవారం వెంకటాపూర్ రెవెన్యూ అధికారులు పాలంపేటకు చేరుకొని జర్నలిస్టులు వేసుకున్న గుడిసెలను తొలగించడం ప్రారంభించారు.ఈ విషయం తెలుసుకున్న జర్నలిస్టులు వెంటనే పాలంపేటకు చేరుకొని గుడిసెల తొలగింపు కార్యక్రమంను అడ్డుకోవడం జరిగింది. అయినప్పటికీ రెవెన్యూ అధికారులు గుడిసెలను తొలగించడం ఆపలేదు. దీంతో జర్నలిస్టులు పాలంపేట రహదారిపై పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు.ఈ క్రమంలో రహదారిపై పెద్ద సంఖ్యలో రాకపోకలు నిలిచి పోయాయి.విషయం తెలుసుకున్న వెంకటాపూర్ మండల తహశీల్దార్ సదానందం,ఎస్సై



జక్కుల సతీష్ పాలంపేట చేరుకొని ఉన్నతాధికారులతో మాట్లాడి,జర్నలిస్టుల సమస్య పరిష్కారం కొరకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు.దీంతో జర్నలిస్టులు ధర్నా కార్యక్రమంను విరమించారు.ఈ సందర్భంగా రామప్ప జర్నలిస్టు సొసైటీ అధ్యక్షుడు బేతి సతీష్ మాట్లాడారు.జర్నలిస్టుల సమస్య పరిష్కారం కొరకు అధికారులు కృషిచేయాలని కోరారు.పాలంపేటలో జర్నలిస్టులు గుడిసెలు వేసుకున్న స్థలాలకువెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు దేశిని మహేందర్,గొరంటాల విజయ్,తీగల యుగంధర్, రంగిశెట్టిరాజేందర్,కేతిరిబిక్షపతి,ఆలుగొండరమేష్,మునిగాలరాజు,బానోత్‌యోగి,దేశిని వినీల్,ఆకుల రామకృష్ణ,ఎనగందుల శంకర్,దండపెల్లి సారంగం, గట్టు ప్రశాంత్,బిరేల్లి రమేష్, పిల్లలమర్రి శివ,రామ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధికి స్థానిక నెహ్రూ పార్క్ సెయింట్ మేరీస్ పాఠశాల విద్యార్థుల చేయూత

**జనగామ జిల్లా సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి ):-**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం జనగామ పట్టణంలోని స్థానిక నెహ్రూ పార్క్ సెయింట్ మేరీస్ పాఠశాల ప్రిన్సిపాల్ బసాని శ్రీధర్ రెడ్డి ప్రోత్సాహంతో విద్యార్థులు వారి పెద్ద మనసుతో వరద బాధితుల కోసం ఇంటింటికీ వెళ్లి తమ వంతు సాయంగా పరిచయస్తులను తగిన ధన సహాయం చేయమని కోరగా , ప్రజలు చేసిన సహాయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసాని శ్రీధర్ రెడ్డి మరియు విద్యార్థులు జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా ని కలిసి వారికి సుమారుగా 25.000 రూపాయలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల అందరినీ అభినందించి ఇలాంటి సహాయానికి ఎల్లప్పుడూ విద్యార్థులు ముందు



అడుగు వేయాలని ప్రేరేపించారు.

# చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం భూ సేకరణ పూర్తి చెయ్యాలి



**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇరిగేషన్, రెవెన్యూ, సర్వే, విద్యుత్తు, అటవీ సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ తో కలిసి చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ భూసేకరణ పై సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం భూ సేకరణ పనులు త్వరిత గతిన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ ను ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు తెలిపారు. చిన్న కాళేశ్వరం



ప్రాజెక్ట్ కింద మందిరం, ఎర్ర, వీరాపూర్, కొత్త చెరువులకు నీటి సరఫరా జరుగుతుందని అన్నారు.మొదటి దశ పంప్ హస్ లో విద్యుత్ సరఫరా పనులనుపూర్తి చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. భూసేకరణ జరుపుతున్న మండలాల లో సర్వేయర్లను నియమించాలని తెలిపారు.ఇప్పటికే పంట కాలువల నిర్మాణ పనులు పూర్తి కావొచ్చాయని త్వరలో ట్రయల్ రన్ నిర్వహణ కోసం ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ చిన్న కాళేశ్వరం ఈ ఈ యాదగిరి, భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ వేంకటేశ్వర్లు, తహశీల్దార్ నాగరాజు, క్రీడల అధికారి జయపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ సీసీ తోనే ఉజ్వల భవిష్యత్తు






**– వరంగల్ 10వ బెటాలియన్ ఎన్ సీసీ కమాండింగ్ అధికారి కల్నల్ సెంథిల్ రామదురై**

**నర్సంపేట/ప్రజాజ్యోతి :**

నర్సంపేట విద్యార్థులకు ఎన్ సీసీ ఒక వరం లాంటిదని, దీనివల్ల ప్రశ్నించేతత్వంతో పాటు ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందని వరంగల్ 10వ బెటాలియన్ ఎన్ సీసీ కమాండింగ్ అధికారి కల్నల్ సెంథిల్ రామదురై అన్నారు. మంగళవారం నర్సంపేట పట్టణంలో గల డఫోడిల్స్ (సీ.బి.ఎస్.సీ)పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు ఎన్ సీసీపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్.ఎస్ రామదురై ఎన్ సీసీ క్యాడేట్స్ తో వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ. విద్యార్థుల క్రమశిక్షణ, సత్ప్రవర్తన, సర్వతో ముఖాభివృద్ధికి ఎన్ సీసీ ఎంతగానోదోహదపడుతుందన్నారు. మానసిక, శారీరక దృఢత్వం బాగుపడి చదువు మీద ధ్యాస పెరుగుతుందన్నారు. శిక్షణ అనంతరం ఐఐటి కాలేజీలో ప్రవేశాలకు తగు రిజర్వేషన్ ఉంటుందని తెలిపారు. డఫోడిల్స్ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎన్ సీసీ ద్వారా వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధికమించ వచ్చన్నారు. మానసికంగా, శరీరకంగా బలపడి పోలీస్, ఆర్మీ, సివిల్స్ ఉద్యోగాలపై కూడా ఆసక్తి పెరుగుతుందన్నారు. ముఖ్యంగా సేవా దృక్పథం పెరిగి సమాజంలో సేవా చేసే అవకాశం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ ఏ.ఎన్.ఓ వెంకటరత్నం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజిముద్దీన్, ఉపప్రధానోపాద్యాయులు రీటా, హెచ్. ఆర్. డి విజయ లక్ష్మి, ఉపాద్యాయులు పాల్గోన్నారు.

# మూడేళ్ల లోపు చిన్నారులను విధిగా ఆంగన్వాడీ కేంద్ర్రాలకే పంపించాలి

**-బచ్చన్నపేటలో ఘనంగా పోషణమాసోత్సవం.**

**-30 మంది మహిళలకు చీరలు అందజేసిన కొండి వెంకటరెడ్డి**

**-పాల్గొన్న జెడ్పీ సీఈవో సరిత, డీఏవో రామారావునాయక్**



**బచ్చన్నపేట, సెప్టెంబర్ 24: (ప్రజాజ్యోతి):**

మూడేళ్ల లోపు చిన్నారులను ఆంగన్వాడీ కేంద్రాలకే విధిగా పంపించాలని చిన్నారులు,గర్భినీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించి అమ్మ కంటే ఎక్కువగా చూసుకునేది అంగన్వాడీ కేంద్రమని జెడ్పీ సీఈవో సరిత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పోషణ మాసం పురస్కరించుకుని మండల స్థాయిలో పోషణమాసం పురస్కరించుకుని స్త్రీశక్తిభవనంలో సామూహిత సీమంతాలు,చిన్నారులకు అన్నప్రాసన వంటి కార్యక్రమాలు నిర్వహించారు.సూపర్వైజర్ మనోహర ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి రామారావునాయక్,ఎంపీడీవోమల్లికార్జున్,ఏపీఎంనాగేశ్వర్రావు,వైద్యసిబ్బంది, అంగన్వాడీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. చిన్నారులను తల్లికంటే ఎక్కువగా ప్రేమగా చూసుకునేది అంగన్వాడీ టీచరే అన్నారు. ఇంట్లో దొరకని పౌష్టికాహారం కేంద్రంలో అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతీ తల్లితండ్రులు విధిగా మూడేళ్ల లోపు చిన్నారులను ఆంగన్వాడీ కేంద్రాలకే పంపించాలన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులకు కేంద్రాలు ఒక వరంలా దోహదపడుతున్నాయని అన్నారు. టీచర్లు అంకితభావంతో పని చేయాలని సూచించారు. తల్లి కంటే ఎక్కువగా ప్రేమగా చూసుకుంటేనే కేంద్రాలకు పిల్లలు వస్తుంటారని అన్నారు. విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. గర్భినీలు ఇంతమందిలో సీమంతాలు చేసుకోవడం అభినందనీయమన్నారు. 30 మందికి చీరలు అందించిన బీఆర్ఎస్ నేత, కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొండి వెంకట్ రెడ్డిని ఆమె అభినందించారు. కార్యక్రమంలో సీడీపీవో రమాదేవి,డాక్టర్ రమ్య, ఆర శ్రీనివాసారావు, డాక్టర్ సృజన, అంగన్వాడీ టీచర్లు గణపురం కవిత,సుంకోజు రజిత,పస్తం లక్ష్మి, బోడిగం వనజ బాలమణి, జ్యోతి, విజయలక్ష్మి, కౌసల్య, రజిని, భాగ్యలక్ష్మి, అంజమ్, సంతోష, ఉషారాణి, కమల, రాములమ్మ, సీసీలు విజయలక్ష్మి, తిరుమల,తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారం పై స్పందించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

– గిరిజన రీజనల్ కో ఆర్డినేటర్ ఆర్సిఓ కార్యాలయం మహబూబాబాద్ లోనే ఉంటుంది

– ప్రజల ప్రయోజన దృశ్య సబ్ రీజినల్ కోఆర్డినేటర్ (ఆర్సిఓ) ఆఫీస్ ములుగు లో ఏర్పాటు చేస్తున్నాం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా మరియు మహబూబాబాద్ జిల్లాలతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తా మహబూబాబాద్ జిల్లా లోని గిరిజన రీజనల్ కో ఆర్డినేటర్ (ఆర్సిఓ) కార్యాలయం ములుగుకు తరలిస్తున్నారు అని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు తప్పుడు ప్రచారాలు నమ్మద్దు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ములుగు లో సబ్ ఆర్సిఓ కార్యాలయం ఏర్పాటు చేస్తున్నాం సబ్ ఆర్సిఓ కార్యాలయం ఏర్పాటు తో ఇటు భూపాలపల్లిజిల్లా తో పాటు, ములుగు ప్రాంతాల ప్రజలకు ఉపయోగ పడుతుంది కొంత మంది వ్యక్తులు పని కట్టుకొని మహబూబాబాద్ నుండి ఆర్సిఓ కార్యాలయంను ములుగుతీసుకుపోతున్నారని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు కోసం నా ప్రయత్నం ఉంటుంది అంతే తప్ప వేరే కాదని అభివృద్ధి విషయములో ములుగు జిల్లా నే కాకుండా మహబూబాబాద్మరియు రాష్ట్ర అభివృద్ధిలో నేను పాలుపంచుకుంటానని మంత్రి వర్యులు సీతక్క అన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి

**-సీపీఎం పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య**



**తొర్రూరు, సెప్టెంబర్ 24 ( ప్రజా జ్యోతి ) :**

ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని సిపిఎం తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో గత రెండు రోజుల క్రితం ఆదివారం జరిగిన సిపిఎం పార్టీ పట్టణ మహాసభలో కొమ్మనబోయిన యాకయ్యను పట్టణ కార్యదర్శిగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లం అశోక్, తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్, మండల కమిటీ పట్టణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొమ్మనబోయిన యాకయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మరియు పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న నన్ను గుర్తించి నాకు సీపీఎం పట్టణ కార్యదర్శిగా పదవి బాధ్యతలు అప్పజెప్పిన తొర్రూరు మండల కమిటీకి పట్టణ కమిటీకి జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండి యాకూబ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పట్టణ కేంద్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

# నిరుపేదకుటుంబానికి..అండగా" యువకానుక టీం"

**-మృతుని కుంటుంబానికి 50 కేజిల బియ్యం అందచేసిన యువత**



**సంగెం,సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి):**

మండలంలోని ఎల్గుర్ రంగంపేట్ గ్రామానికి చెందిన పోతుల మల్లేష్-లత కుమారుడు చరణ్ 17-09-2024 రోజున అనారోగ్య రీత్యా చనిపోయిన విషయం తెలిసిందే..కాగా మల్లేష్ కుటుంబం రెక్క ఆడితేనె డోక్కడాని పరిస్థితి,చేతికి అందవచ్చిన కొడుకు అకాల మరణం ఆ దంపతులకు తీరని లోటు. చరణ్ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి కోరుతూ వారి కుటుంబానికి మంగళవారం రోజున ఎల్గుర్ రంగంపేట యువకానుక టీం పరమర్శించి ఓదార్చి మనోధైర్యంకల్పించారు. ఈకార్యక్రమంలో బొమ్మాల శంకర్,పసునూటి అశోక్,వడ్లకొండ శ్రవణ్,ఇమ్మడి సుమన్,చింతల రాజు ఉన్నారు

# నగరంలో నకిలీ కేటుగాళ్లు

– బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ వస్తువులు అమ్మకం
– రూ. 29 లక్షల విలువ గల నకిలీ ఎలక్ట్రికల్ వైర్స్ మరియు స్విచ్ లు పట్టివేత



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):**

అడ్డదారిలో ఎక్కువ డబ్బులు దండుకునేందుకు నకిలీ వస్తువులను బ్రాండెడ్ బాక్సులలో పెట్టి అధిక ధరలకు అమ్ముతూ పోలీసులకు అడ్డంగా బుక్కైన ఘటన ఘటన నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలలోకెళితే నగరంలోని అండర్ బ్రిడ్జి శివనగర్ ప్రాంతంలో చౌదరి ధనరావు(40) అనే వ్యక్తి శ్రీ పార్వతి ఎలక్ట్రికల్స్ పేరుతో దుకాణం నడుపుతున్నాడు. ఇట్టి దుకాణంలో భవన నిర్మాణ రంగంలో వాడే ఎలక్ట్రికల్ వైర్స్ మరియు స్విచ్ లను బ్రాండెడ్ కంపెనీలు అయినటువంటి పాలీ క్యాబ్, ఫినోలెక్స్, వి గార్డ్, ఏంకర్ కంపెనీల ముసుగులో నకిలివి అమ్ముతున్నారనే పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ మరియు మిల్స్ కాలనీ పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టగా ఈ నకిలీ వ్యాపారం బయటపడింది. టాస్క్ ఫోర్స్ మరియు మిల్స్ కాలనీ పోలీసులు సంయుక్తంగా చేసిన ఆపరేషన్ లో రూ.28,67,762/- ల విలువ గల వైర్స్ మరియు స్విచ్ లు గుర్తించి సీజ్ చేశారు. దర్యాప్తులో భాగంగా శ్రీ పార్వతి ఎలక్ట్రికల్స్ యజమాని చౌదరి ధనరావు విచారించగా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీలకి చెందిన వస్తువులకు మార్కెట్లో చాలా డిమాండ్ ఉన్నందున ఎక్కువగా డబ్బులు సంపాదించాలనే దురాశతో విక్రయిస్తున్నానని తెలిపాడు. తదుపరి విచారణ నిమిత్తం నిందితున్ని మరియు స్వాధీన పరుచుకున్న సామగ్రిని మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ మల్లయ్యకు అప్పగించడమైనది. ఇట్టి కేసులో ప్రతిభ కనబరిచిన టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎస్ రాజు, ఎస్ఐ భాను ప్రకాశ్ మరియు సిబ్బందిని టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ అభినందించారు.

# నల్లబెల్లం పట్టివేత



**క్రైమ్ న్యూస్ సెప్టెంబర్24(ప్రజాజ్యోతి) :**

మంగళ వారం రోజు శంకర్ నాయక్ కాలనీ జామ తండా గ్రామములో పక్కా సమాచారం మేరకు గూగులోతు నరేశ్ నివాసి ఆవులేగా తండా , బానొత్ బాలు నివాసం నల్లగుట్ట తండా అను వారు చిత్తూర్ నుండి నల్ల బెల్లం కొనుగోలు చేసి అక్రమముగా హైదరాబాద్ ఉంటున్న గూగులోత్ సుమన్ ఇంటిలో దాచి పెట్టగా రైడ్స్ నిర్వహించి, 44 బస్తాల నల్ల బెల్లం (22 క్వింటల్స్), 4 బస్తాల పటిక( 2 క్వింటల్స్) ను స్వదీన పరుచుకొని ఇద్దరి పై కేసు నమోదు చేయనైనది, ఇట్టి బెల్లం విలువ రూ. 2, 40,000/-. మండలం లో ఎవరైనా ఆక్రమ వ్యాపారాలకు పాల్పడితే కటిన చర్యలు తప్పవని నెల్లికుదుర్ ఎస్ఐ రమేశ్ బాబు హెచ్చరించనైనది.

# కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు పెద్దపీట

-తెలంగాణ బీసీ కులాల ఫెడరేషన్ సమితి
-బీసీలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలబడుతుంది
-వి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి యాకన్న గౌడ్



**పాలకుర్తి / సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :**

కాంగ్రెస్ పార్టీ తోనే బీసీలకు పెద్దపీట సాధ్యమని, సబ్బండ కులాలకు, వర్గాలకు రానున్న రోజుల్లో సంబరాలు జరిగే విధంగా కాంగ్రెస్ పార్టీ చేయబోతుందని, బీసీలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి యాకన్న గౌడ్ అన్నారు. తెలంగాణ బీసీ కులాల ఫెడరేషన్ సమితి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ రవీంద్ర భారతి లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీలకు అభివృద్ధిలోగానీ, రాజకీయంగా గాని అవకాశం కల్పించకపోవడం చాలా బాధాకరమని, బీసీ కులాలను ఎన్నో రకాలుగా ఆశలకు గురిచేసి నిరాశపరిచిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని, గడిచిన తొమ్మిది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి అవకాశాలు కల్పించకపోగా నిరాశకు గురి చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో బీసీలకు రానున్న స్థానిక సంస్థలలో పెద్దపీట వేస్తుందని సభాముఖంగా సీఎం రేవంత్ రెడ్డి, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా రాజు యాదవ్, మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత, మోకు దెబ్బ జనగామ జిల్లా కార్యదర్శి మొగుళ్ళ కుమార్ గౌడ్, యాదవ సంఘం జిల్లా నాయకులు సలేంద్ర శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్లుతో స్పెషల్ సమ్మరి రివిజన్





**సెప్టెంబర్ 24,మంగళవారం మహబూబాబాద్ జిల్లా :**

మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయం, హైద్రాబాద్ నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లుతో స్పెషల్ సమ్మరి రివిజన్ (ఎస్ఎస్ఆర్) పై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఓటర్ నమోదు కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలి::ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈ.ఆర్.ఓ .నెట్ 2.0 పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ రాష్ట్రంలో ఓటర్ నమోదు కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, స్పెషల్ సమ్మరీ రివిజన్ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ,గత వారం రోజులుగా నూతన ఓటర్ నమోదు పై చేపట్టిన ఇంటింటి సర్వే పని తీరు చాలా మెరుగుపడిందని, ఇప్పటి వరకు 90 శాతం పైగా ఇంటింటి సర్వే పూర్తయిందని, సెప్టెంబర్ 28 నాటికి 100% ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటి సర్వే పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్ ఉన్న ఓటర్ నమోదు సంబంధించి ఫారం 6, ఫారం 7, ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సీ.ఈ.ఓ ఆదేశించారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిన వారి వివరాలు నోటీసు జారీ చేసి నిర్దేశిత ప్రోసీజర్ ఫాలో అయిన తరువాత తొలగించాలని అన్నారు.ఇంటింటి సర్వే లో ఆధార్ నెంబర్ సేకరణ తప్పనిసరి కాదని , ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చని, బలవంతం చేయరాదని అన్నారు. ఇంటింటి సర్వే సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలు, నూతన ఓటర్ల నమోదు సంబంధించిన అంశాలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు




తెలియజేయాలని అన్నారు. నూతన ఓటరు కార్డుల ముద్రణకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సమర్పించాలని, పోలింగ్ కేంద్రం లోకేషన్, ఫోటోలను బి.ఎల్.ఓ యాప్ లను అప్ లోడ్ చేయాలని అన్నారు.బి.ఎల్.ఓ యాప్ వినియోగం పై బూత్ స్థాయి అధికారులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియ డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ అక్టోబర్ 29 ముందు పూర్తి చేయాలని సీఈఓ అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అండ్ ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, మహబూబాబాద్,తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, తహసిల్దార్స్ భగవాన్ రెడ్డి, సైదులు, డిసిఓ వెంకటేశ్వర్లు, కలెక్టర్ ఏఓ పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ దేశానికి కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం

**- గుండెపూడి గ్రామశాఖ మహాసభలో**
**-సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

**మరిపెడ,సెప్టెంబర్24 (ప్రజా జ్యోతి) :**

దేశంలో పెట్టుబడుదారి వ్యవస్థ ఉన్నంతకాలం దోపిడి ఉంటుందని వారి విధానలతో ప్రజల జీవనస్థితులు దెబ్బతింటునాయని దీంతో నిరుద్యోగం పేదరికం పెరుగుతుందని ఎన్నడో ఒకనాడు శ్రీలంక తరహాలో ఈ దేశన్నికి కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయంగా ముందుకు వస్తారని సిపిఐ(ఎం) మహబూబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గుండెపూడి గ్రామంలో సిపిఐ (ఎం) మహాసభ రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. ముందుగా ఇటీవల కాలంలో అమరులైన జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, ఐద్వా నాయకురాలు సర్పంచు సావిత్రిమ్మ సంతాపం ప్రకటించి వాళ్ల కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సభ కు హాజరైన సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పని అయిపోయిందని, ఎర్రజెండాఎక్కడుందని హేళన చేస్తున్న వారికి మన పక్కన ఉన్న శ్రీలంక ఒకవేగుచుక్కల ధ్రువతారల వెలిచారని దేశ అధ్యక్ష పదవిని దక్కించుకున్న ఘన చరిత్రఎర్రజెండాకుందన్నారు. అంతేగాక ఆనాటి వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట లో వేలమంది బలిదానం గావించబడ్డారని తెలిపారు. వారి పోరాట స్ఫూర్తితో దున్నేవాడికే భూమి కావాలని చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, ఎందరో వీరుల ప్రాణ త్యాగాల చరిత్ర ను తారుమారు చేయటానికి బిజెపి ఇలాంటి మత సంస్థలు విమోచన దినం పేరుతో వక్రీకరించటం సిగ్గు సెటున్నారు. ఆనాటి ఎర్రజెండా ఇచ్చిన స్ఫూర్తితో గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం




చేయాలని ఆయనపిలుపునిచ్చారు. అంతేగాక గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయటానికి ప్రజా పోరాటాలు నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో అలసత్వం చేస్తుందని రైతు రుణమాఫీ పూర్తిగా చెయ్యలేదని విమర్శించారు. అలాగే గ్యాస్ ఉచిత కరెంటు ,వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయలు ,ప్రతి మహిళకు 2500 ఇస్తాన సంక్షేమ పథకాలు కూడా ఇప్పటివరకు అమలు కాలేదని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అలవాల వీరయ్య , మండల కార్యదర్శి దుండి వీరన్న, మండల ఆర్గనైజర్ బాణాల రాజన్న ,గ్రామ కార్యదర్శి గుండగాని మధుసూదన్, శాఖ కార్యదర్శిలు ఎస్ కె షరీఫ్, అల్లి శ్రీనివాసరెడ్డి, సోషల్ మీడియా బాధ్యులు బోడపట్ల రాజశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు ఎస్ కె మౌలానా, మండల నాయకులు అనంత చారి, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్**

**పాలకుర్తి సెప్టెంబర్ 24( ప్రజా జ్యోతి)**

మండల కేంద్రం లో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల లేక పేద విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్మారక భవనంలో సిపిఎం శాఖా మహాసభ రాపర్తి మంజుల అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం సిపిఎం జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో జూనియర్ డిగ్రీ కళాశాల లేకపోవడంతో పేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలో ఫీజులు కట్టలేక చదువుకు దూరమై కూలి నాలి పని చేసుకుంటున్నారని అన్నారు. పై చదువుల నిమిత్తం జనగాం, ఘన్పూర్ వెళ్ళవలసి పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు



గడుస్తున్నా విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రానున్న రోజుల్లో సిపిఎం పార్టీని ప్రజాసంఘాలను బలపేతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, సిహెచ్ నితిన్, సిహెచ్ సంధ్యారాణి, ఎం అంజమ్మ, సిహెచ్ నిఖిల్, డి రాజు, పి నాగసాయి, జి సంతోష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సుమారు 50 లక్షల విలువగల గంజాయి పట్టివేత




**గూడూరు సెప్టెంబరు 24 (ప్రజాజ్యోతి) :**

మండలంలో గుప్పు మంటున్న గంజ పట్టు బడుతున్న అగని రవాణా. మంగళవారం రోజు గూడూరులో 187 కేజీ ల గంజాయి పట్టిబడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా నుండి హైదరాబాద్ గాంజా తరలిస్తున్నారని సమాచారం తో పోలీస్ బృందం మచ్చేర్ల గ్రామం హైవే రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా రెండు కార్లలో 187



కేజీ ల గంజాయి సుమారు 47 లక్షల 76 వేల రూపాయల విలువగల గంజా పట్టుబడింది. దీనితో పాటు నలుగురి పైన కేసు నమోదు చేశారని డీఎస్పీ తిరుపతి రావు తెలిపారు. వారితో పాటు సిఐ బాబురావు,ఎస్ ఐ గిరిధర్ రెడ్డి, కొత్తగూడ ఎస్ఐ కుశకుమార్ పాల్గొన్నారు...

## జాతీయ లోక్ అదాలత్ ను

# విజయవంతం చేయండి

**- ఎస్2 సినిమా హాల్లో ప్రచార వీడియో తిలకించిన కలెక్టర్**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):**

సెప్టెంబర్ 28న వరంగల్ హనుమకొండ కోర్టుల పరిధిలో లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారు. జిల్లా ప్రజలు వారి వారి సమస్యల పట్ల లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించేందుకు వీలుగా జిల్లా వ్యాప్తంగా లోకల్ చానల్స్ తో పాటు సినిమా థియేటర్ లో విస్తృత ప్రచారం చేయడం జరుగుతుంది. అందులో భాగంగా పి.వి.ఆర్ మాల్ లోని ఎస్2 సినిమా థియేటర్లో ప్లే అవుతున్న లోక్ అదాలత్ వీడియోను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా జడ్జి వి నిర్మల గీతాంబ, డీసీపీ రవీందర్ లు స్వయంగా వీక్షించారు. వీరి వెంట వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ బీసీ నేతలతో సమావేశమైన కేటీఆర్

**- పాల్గొన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కార్యనిర్వాహక అధ్యక్షులు కే.టీ.రామారావు పార్టీకి చెందిన బీసీ ప్రముఖులతో సమావేశమయ్యారు. మంగళవారం తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు జోగు రామన్న,వీ.శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, బూడిద భిక్షమయ్య గౌడ్ తదితరులతో భేటీ అయ్యారు. బీసీ నాయకులతో కేటీఆర్ పలు అంశాలపై లోతుగా చర్చించారు,పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తమిళనాడులో బీసీల సంక్షేమం, సముద్ధరణకు అమలవుతున్న పథకాలు, కార్యక్రమాల అధ్యయనానికి పార్టీకి చెందిన బీసీ నాయకులు త్వరలో ఆ రాష్ట్రంలో పర్యటిస్తారని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ బీసీ కమిషన్ మాజీ సభ్యులు జూలూరు గౌరీశంకర్, ఆంజనేయులు గౌడ్,శుభప్రద పటేల్, ఉపేంద్రాచారి,కిశోర్ గౌడ్, నాయకులు చిరుమళ్ల రాకేష్,గెల్లు శ్రీనివాస్ యాదవ్, రాజారాం యాదవ్, రవీందర్ సింగ్,ఆలకుంట హరి,వొడపల్లి మాధవ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## చిన్నారి సాయి శ్రీ తల్లిదండ్రులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర



**మొగుళ్లపల్లి సెప్టెంబర్ 04 ప్రజాజ్యోతి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన సాయి శ్రీ అనే ఏడేళ్ల అమ్మాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆ అమ్మాయి తల్లిదండ్రులను పరామర్శించి, ఓదార్చారు. ఆయన వెంట చిట్యాల వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ కోడారి రమేష్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, వరంగల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పిన్నింటి వెంకట్ రావు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మయ్య, సీనియర్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కు సీఎం కుర్చీపై ఉన్న సోయి సిరిసిల్ల జనాలపై లేకపోవడం దురదృష్టకరం

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గాజుల మల్లయ్య గౌడ్**



**మొగుళ్లపల్లి సెప్టెంబర్ 04 ప్రజాజ్యోతి:**
అధికార దాహం తీరని కల్వకుంట్ల తారక రామారావుకు సీఎం కుర్చీపై ఉన్న సోయి సిరిసిల్ల ప్రజానీకంపై లేకపోవడం దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గాజుల మల్లయ్య గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ రామారావు కనబడడం లేదంటూ..స్థానిక నియోజకవర్గ ప్రజలే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన విషయాన్ని కేటీఆర్ గమనించాలన్నారు. కేటీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి కుటుంబంపైన విమర్శలు చేసే నైతిక హక్కు లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి కుటుంబ పాలన, ఫామ్ హౌస్ రాజకీయాలు రావని తెలిపారు. ప్రజాపాలనను అందిస్తున్న రేవంత్ రెడ్డిపై విమర్శలు మానుకుని..నిన్ను నమ్మి ఓట్లు వేసిన సిరిసిల్ల ప్రజలకు సేవ చేసుకోవాలని గాజుల మల్లయ్య గౌడ్ హితువు పలికారు.

# 15వ ఆర్థిక సంఘం నిధులకు కౌన్సిల్ ఆమోదం

- మాజీ కార్పొరేటర్ల కు సంతాప సూచకంగా మౌనం పాటించిన కౌన్సిల్
- ప్రతిపాదిత 17ఎజెండా అంశాల్లో 16 అంశాలకు ఆమోదం తెలిపిన కౌన్సిల్
- ఎక్స్ అఫీషియో సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రి
- విద్య, వైద్యం, అభివృద్ధి, సంక్షేమలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి
- మంత్రి కొండా సురేఖ
- మేయర్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :**
బల్దియా ప్రధాన కార్యాలయంలో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన మంగళవారం కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 15వ ఆర్థిక సంఘం నిధులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ప్రస్తుత పాలక వర్గానికి చెందిన 61వ డివిజన్ కార్పొరేటర్ ఎలకంటి రాములు, మాజీ కార్పొరేటర్ ఎలుగం శ్రీనివాస్ ల మృతికి సంతాప సూచకంగా కౌన్సిల్ మౌనం పాటించింది. కౌన్సిల్ లో ప్రతిపాదిత 17ఎజెండా అంశాల్లో 16 అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. మంత్రిగా మొదటిసారిగా కౌన్సిల్ కు హాజరైన మంత్రి కొండా సురేఖకు మేయర్, కమిషనర్, ఎమ్మెల్యేలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బల్దియా ఎక్స్ అఫీషియో సభ్యురాలిగా మంత్రి వర్యులు కొండా సురేఖ ప్రతిజ్ఞ( ఓత్) చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ విద్యా వైద్యం అభివృద్ధి సంక్షేమలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించి అమలుకు కృతనిశ్చయంతో ఉన్నారని అన్నారు. జిడబ్ల్యుఎంసీ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలలో స్టేడియంల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి ప్రభుత్వానికి ఆమోదం నిమిత్తం పంపాలన్నారు. నగరంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి వరంగల్ నగరం స్వచ్ఛదనం పచ్చదనంతో పరిఢవిల్లేలా మరింత పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల సమయంలో వరదల నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో అధికారుల శ్రమ ప్రశంసనీయమని ఈ సందర్భంగా కౌన్సిల్ తరఫున వారిని అభినందిస్తూ ప్రశంస పత్రాలు కూడా జారీ చేయాలని మంత్రి కోరారు. మహానగరంలో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులతో సహా అదనంగా 100 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కోరుతూ కౌన్సిల్ తీర్మానించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపి మంజూరుకు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. ప్రాపర్టీ సెల్ఫ్ అసెస్మెంట్ క్రింద ఇంటి యజమానులకు 25 రెట్లు అధికంగా నమోదైన పన్నును మాఫీ చేయుటకు కౌన్సిల్లో తీర్మానించడం జరిగింది. ఓకే ఇంటికి రెండు నల్లాల పన్ను బిల్లులు వస్తున్న యజమానుల వివరాలు సేకరించి వాటిని రద్దు చేయుటకు కౌన్సిల్లో ప్రతిపాదించాలని మంత్రి కోరారు. పారిశుధ్యం మంచినీటి సరఫరాపై తరచుగా సమీక్షలు నిర్వహిస్తూ భవిష్యత్తు ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని మంత్రి సూచించారు. హైదరాబాద్కు ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయుటకు బహుముఖ వ్యూహాలను సీఎం అమలు చేస్తున్నారని అన్నారు. 2050 వరకు జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని దానికి అనుగుణంగా వరంగల్ నగర అవసరాలకు సరిపోయేలా మాస్టర్ ప్లాన్ ను రూపొందిస్తున్నామని, ఫార్మా సిటి, ఐటి సర్వీసెస్, మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్, ఎకో టూరిజం, ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్, స్టేడియం, ఎయిర్ పోర్టు, లాజిస్టిక్స్ పార్కు, టూరిజం వంటి అంశాలు ప్రధానంగా ఉండేలా మాస్టర్ ప్లాన్ ను తయారు చేస్తున్నామని అన్నారు. వరంగల్ నగరం ఇన్నర్ రింగ్ రోడ్డు మరియు ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపడుతున్నామని, వరంగల్ లో ఎయిర్ పోర్టు నిర్మాణానికి కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. నగరంలో డెంగ్యూ, మలేరియా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, 40 ఏళ్ల పైబడిన మహిళలను గుర్తించి వారికి మల్టీ విటమిన్ మందులను పంపిణీ చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మెప్మా విభాగంలో టౌన్ మిషన్ కోఆర్డినేటర్ (టి ఎం సి) కే. రమేష్ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాడని తన దృష్టికి వచ్చిందని వెంటనే తన ప్రవర్తన మార్చుకోవాలని రమేష్ ను మంత్రి మందలించారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి సభకు విచ్చేసిన అందరికి రాబోవు బతుకమ్మ పండుగ మరియు విజయ దశమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద మహానగరమైన వరంగల్ సమగ్ర అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి బహుముఖ వ్యూహాలను అమలు చేస్తున్నారన్నారు.వరంగల్ నగర ప్రజల చిరకాల వాంఛగా మిగిలిపోయిన భూగర్భ మురుగు నీటి పారుదల (యు జి డి) వ్యవస్థ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారు. గత జూన్ మాసంలో వరంగల్ పర్యటన సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి మరియు జిల్లాకు చెందిన మంత్రులు, ప్రజాప్రతినిధులు అధికారులతో సమీక్షించి గ్రేటర్ వరంగల్ సమగ్రాభివృద్ధికి చేపట్టాల్సిన అభివృద్ధి పనుల పై దిశా నిర్దేశం చేశారని, అందులో భాగంగా దేశంలోనే పేరుగాంచిన ప్రైవేట్ సంస్థతో డి.పి.ఆర్ తయారు చేయుటకు ఎంపిక చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, అండర్ గ్రౌండ్ కేబుల్స్, అండర్ గ్రౌండ్ వరద నీటి కాలువలు, అండర్ గ్రౌండ్ తాగు నీటి సరఫరా ప్రాజెక్టులను (ఎస్ టి పి) లను అమలు చేసేందుకు నిపుణులచే డి.పి.ఆర్.లు సిద్ధమవుతున్నాయన్నారు. వరంగల్ నగరాభివృద్ధి శరవేగంగా దూసుకెళుతున్నది. మున్సిపల్ జనరల్ ఫండ్స్, 15వ ఆర్థిక సంఘం నిధులు, స్మార్ట్ సిటీ ఇతర ప్రభుత్వ నిధులతో ప్రతిపాదించిన అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్ లో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ డివిజన్లలో అత్యవసర పనుల నిమిత్తం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. హన్మకొండ ప్రాంతంలో కీలకమైన నయీమ్ నగర్ నాలా విస్తరణ, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న వంతెనల విస్తరణ అభివృద్ధి పనులు ఇరిగేషన్, జి.డబ్ల్యు.ఎం.సి., ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆరు నెలల్లోనే పూర్తి చేయడం అభినందనీయమన్నారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి ముందుకు తీసుకుపోవడంలో కృషి చేసారు. నయీమ్ నగర్ బ్రిడ్జి వేగవంతంగా పూర్తి కావడం వల్ల మన పాలకవర్గానికి మంచి పేరు లభించిందని తెలియజేస్తున్నాను. వరంగల్ నగరం ముంపునకు గురికాకుండా ఉండడానికి గాను ముందస్తుగా ప్రణాళిక బద్ధంగా నాలాలు, అంతర్గత డ్రైనేజీలలో పూడికతీత పనులు చేపట్టడం వల్ల వరద నీరు సాఫీగా నగరం నుండి బయటకు వెళ్లాయి. ములుగు రోడ్ అజార హాస్పిటల్ వద్ద బ్రిడ్జి నిర్మాణం చేయడం వల్ల వరంగల్ నగరంలోని పలు కాలనీలకు ముంపు ప్రమాదం తప్పింది. ఇదే స్ఫూర్తితో మిగిలిన వంతెనలు కూడా పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను. నగర సుందరీకరణలో భాగంగా 14 ముఖ్యమైన జంక్షన్లను సీతాకోక చిలుక, చెయ్యి, ఈఫిల్ టవర్, శంఖం తదితర వినూత్న థీమ్ లతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దడం జరుగుతున్నదని, అందులో కొన్ని ఇటీవల ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. మహిళలను వ్యాపార పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన ఇందిరా మహిళా శక్తి పథకం కింద వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలో ఆరు మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటికే హన్మకొండ కలెక్టరేట్, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, కాకతీయ యూనివర్సిటీ వద్ద ఇందిరా మహిళా క్యాంటీన్లను ప్రారంభించుకున్నాం. వరద బాధితుల సహాయార్థం 25 పునరావస కేంద్రాలు ఏర్పాటు చేశాం. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించడం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు. పునరావాస కేంద్రాల్లో వరద బాధితులకు భోజనం, అల్పాహారం, దుప్పట్లు, ఉచిత వైద్య శిబిరం తదితర వసతులు కల్పించడం జరిగిందన్నారు. ప్రస్తుత ఎజెండాలో 15 ఆర్థిక సంఘం నిధులతో ముఖ్యమైన అభివృద్ధి పనులు ఆమోదించు కోవడం జరిగిందని, అదేవిధంగా ఇంటింటా చెత్త సేకరణ, ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు నూతనంగా వాహనాలు కొనుగోలు చేయుటకు ప్రతిపాదించడం జరిగిందన్నారు.

# ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడేది ఎర్ర జెండానే

-సిపిఎం మండల కార్యదర్శి ఉప్పనపల్లి శ్రీనివాసరావు.....

**డోర్నకల్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) :**

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చక మోసం చేస్తున్నాయని, ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడేదే ఎర్ర జెండానే అని సిపిఎం మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాసరావు అన్నారు. డోర్నకల్ మండలంలోని చిలుకోడు గ్రామం లో సిపిఎం నూతన గ్రామ కార్యదర్శిగా గాదే నాగేశ్వరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 12వ గ్రామ మహాసభ కార్యక్రమాన్ని గ్రామ కార్యదర్శి గాదే లక్ష్మయ్య అధ్యక్షతనలో సిపిఎం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కార్యదర్శి ఉప్పనపల్లి శ్రీనివాసరావు, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు బొబ్బ వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూఎన్నికల ముందు రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెబుతూ కాలయాపన చేస్తోందని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారాన్ని అప్పగిస్తే.. నేటి వరకు రుణమాఫీ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వారు వారి మేనిఫెస్టోలో తెలిపినట్లు రైతులకు ఎకరాకు పెట్టుబడి సాయం కింద రూ. 15వేలు, కౌలు రైతుకు రూ. 12వేలు, రైతు కూలీలకు రూ. 12 వేలు తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ ఉత్పత్తులకు ఇస్తామన్న 500 రూపాయల బోనస్ ఇవ్వాలని వ్యాఖ్యానించారు. బారాస ప్రభుత్వం తరహా లోనే కాంగ్రెస్ సర్కార్ కూడా అప్పులు చేస్తుందన్నారు. వితంతువులకి, ముసలవ్వలకి, వికలాంగులకు




పెంచి ఇస్తానన్న పింఛన్లు జాడపత్తాలేదని చెప్పారు. మహాలక్ష్మి పథకం కింద మహిళా మణులకు ప్రతినెల రూ. 2500 వందల సాయం రూ. 500కే వంట గ్యాస్ సిలిండర్ కళ్యాణ్ లక్ష్మి పథకం కింద తులం బంగారం,రూ లక్షనగదు యువతులకు స్కూటీల పంపిణీ హామీల అమలు ఊసే లేదన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం మినహా ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదన్నారు. కొత్త రేషన్ కార్డుల మంజూరు ఊసే లేదన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పతనం తప్పదని అలాగే కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని హెచ్చరించారు. ప్రజా సమస్యల పై ప్రజల కోసం నిరంతరం పోరాడేది ఎర్ర జెండానే అని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో, గుడిమెట్ల అబ్బన్న, కుంభం ప్రభాకర్, అన్నెగాని శ్రీనివాస్, మార్గం అనిల్, బి వెంకన్న,కే యాకయ్య, లింగయ్య, మార్గం ఉప్పలమ్మ, పి శ్యామలమ్మ,జి మంగమ్మ, జి సరస్వతి పాల్గొన్నారు.

# ముత్తూట్ పిన్ కార్స్ 14వ వార్షికోత్సవం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)**

జిల్లా కేంద్రం లోని స్థానిక బస్సు డిపో ఎదురుగా ముత్తూట్ ఫిన్ కార్స్ 13 వసంతాలు పూర్తిచేసుకుని 14వ వసంతంలోకి అడుగుపెడుతున్న శు భ సందర్భంగ మొదటగా ముత్తూట్ ఫిన్ కార్స్ ఏరియా రీజనల్ మేనేజర్ వల్లపు రామ్మూర్తి కస్టమర్లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. ఆ తదనంతరం ప్రారంభించిన మొదటి రోజే మొదటి వచ్చిన మొదటి కస్టమర్ ను స్వాగతించుకొని అతనికి శాలువాతో సత్కరించి గౌరవంగా సాగనంపీ మహబూబాబాద్ ముత్తూట్ పిన్ కార్స్ బ్రాంచ్ మేనేజర్ బొల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ మా ముత్తూట్ పిన్ కార్స్ సేవలు ప్రతి గ్రామ గ్రామానికి తీసుకెళ్తామని ప్రతి ఒక్క కస్టమర్లను అన్ని రకాలైన సేవలందిస్తూ మేము కాపాడుకుంటామని,బ్రాంచ్ కి వస్తున్నటువంటి కస్టమర్లకు మంచి సర్వీసు అందిస్తామని ఈ ముత్తూట్ పెయింట్ కే కార్స్ లో గోల్డ్ లోన్లు,ద్విచక్ర వాహన లోన్లు, ఫిక్స్డ్ డిపాజిట్ లాంటి ఎన్నో రకాలైన సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచుతూ బ్రాంచ్ కి వచ్చిన



ప్రతి కస్టమర్ ను కు తప్పకుండా వారికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తూ ఎల్లవేళలా కాపాడుకుంటామని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా రీజినల్ మేనేజర్ వల్ల రాముర్తి , బ్రాంచ్ మేనేజర్ బొల్లు శ్రీనివాస్, రాజేష్, దస్తగిరి, ఆపరేటర్లు ముత్తూట్ ఫిన్ కార్స్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# బీసీలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలబడుతుంది

– వి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి యాకన్న గౌడ్.

**పాలకుర్తి సెప్టెంబర్24( ప్రజా జ్యోతి )**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులాలకు అండగా నిలబడుతుందని వి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మొలుగురి యాకయ్య తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం విఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో ములుగురి యాకయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం బీసీలను అభివృద్ధిలో రాజకీయంగా ఆర్థికంగా బీసీలకు అవకాశాలు కలిగించలేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో బీసీలకు రానున్న స్థానిక సంస్థలలో పెద్దపీట వేస్తుందనిఅన్నారు ఈ కార్యక్రమంలోవిశిష్ట




అతిథిగాపాల్గొన్న రాజు యాదవ్. మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత మోకు దెబ్బ జనగాం జిల్లా కార్యదర్శి మొగుళ్ళ కుమార్ గౌడ్ యాదవ సంఘం జిల్లా నాయకులు సలేంద్ర శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

# శ్రమదానంతో రోడ్డు గుంతలు పొడిచిన

-గంగారం ఎస్సై రవికుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు సహకారంతో



**గంగారం సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) :**

పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దానసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకుగంగారం మండలం లో ప్రధాన రోడ్డు గుంతల మయమై రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కరంగా మారగా పోలీసు వారి సహకారంతో శ్రమ దానం చేసి మంగళవారం లోతైన గుంతలను పూడ్చి ఇబ్బందులు తొలగించారు. దాదాపు రోడ్డు మీద ఉన్న మొత్తం లోతైన గుంతలు, వర్షానికి నీరు చేరి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉండేది. పరిస్థితులను గమనించిన గంగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు,గంగారం ఎస్సై రవికుమార్ సహకారంతో జెసిపి మరియు ట్రాక్టర్ లతో మొరం పోయించి స్వయంగా శ్రమదానం చేసి గుంతలు పూడ్చి చదును చేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :**

కొడకండ్ల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ. చింత రాజు ను మంగళవారం నర్సింగాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు వలబోజు రమేష్, నర్సింగాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు కప్పల రంగయ్య, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు గుర్రం రమేష్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ముత్యం వినోద్, మాజీ వార్డ్ మెంబర్లు ఎల్ల గౌడ్, శాపటి వీరన్న ( రజిత), పనస అంతయ్య, పనస రాములు, కప్పల నాగయ్య, బూర్గు ఉప్పలయ్య, బూరుగు శ్రీనివాస్, లకిడి ఉపేందర్, మోడపల్లి యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో బిజెపి పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారు





**పాలకుర్తి సెప్టెంబర్ 24( ప్రజా జ్యోతి ) :**

నియోజకవర్గంలో బిజెపి పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని, లక్ష సభ్యత్వాలు బిజెపి రాష్ట్ర సభ్యత ఇంచార్జి గోలి మధుసూదన్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేక రామ్మోహన్ రెడ్డి తెలిపారు. పగల వారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు దుంపలు సంపత్ అధ్యక్షతన సోమేశ్వర ఫంక్షన్ హాల్లో సభ్యత నమోదు సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా గోలి మధుసూదన్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేక రామ్మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని నియోజకవర్గం లో లక్ష సభ్యత్వ మార్క్ దాటే విధంగా ప్రతి బూతులో ప్రతి గ్రామంలో ప్రతి శక్తి కేంద్రం ఇన్చార్జులు పనిచేయాలని అన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రజల సంక్షేమాల కోసం అనేక రకాలైన ప్రభుత్వ పథకాలతో నిరుపేదలైన వారికి ఇన్సూరెన్స్ ల పేరా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నది కాబట్టి ఈ సంక్షేమ పథకాలను చూసే ప్రజలు సభ్యత్వానికి ముందుకు వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమ తదనంతరం మండల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుత్ వైద్యులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు చౌడ రమేష్ దుబ్బ రాజశేఖర్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్ కడుదుల నిరంజన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మడపల్లి సోమన్న, నియోజకవర్గ కోకన్వీనర్ సుంకర నేను కోటేశ్వర్, కొడకండ్ల అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్,మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్ వేల్పుల దేవరాజు, ఉపాధ్యక్షులు ఈర్ల రాజు,బోనగిరి శ్రీను, జిల్లా ఓబీసీ కార్యదర్శి సమ్మయ్య చారి, బీజేవైఎం కార్యదర్శి రాణా ప్రతాప్ చారి, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు లకావత్ రవి మండల నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలి.





**-జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డులను తీసుకురావాలి.**

**-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి :**

హనుమకొండ జిల్లాకు వివిధ క్రీడాంశాలలో రాష్ట్రస్థాయిలో క్రీడాకారులు అవార్డులను తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. హనుమకొండ జేఎన్ఎస్ యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా యువజనోత్సవాలను కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు వివిధ క్రీడల్లోనూ రాణించాలన్నారు. జిల్లా స్థాయిలో రాణించిన విధంగానే రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభను చాటాలన్నారు. విద్యార్థులు అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించారని పేర్కొన్నారు. సైన్స్ మేళాను కలెక్టర్ సందర్శించి సైన్స్ సంబంధిత హనుమకొండ ప్రయోగ ప్రదర్శనల గురించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాటి గురించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు సైన్స్ మేళాలో పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థులు చాలా అద్భుతమైన ప్రాజెక్టులను రూపొందించారని అన్నారు. రాష్ట్రస్థాయి సైన్స్ మేళాలో కూడా ఈ ప్రాజెక్టుల ప్రదర్శనలు విజయం సాధించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడాధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న పోటీల్లో ప్రతిభ కనబరిచే క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండీ. అజిజ్ ఖాన్ మాట్లాడుతూ స్వామి వివేకనంద యువతకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత పరశురాములు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంచినీటి సహాయకుల శిక్షణ..

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి :**




తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ పతకం ద్వారా పరకాల, నడికూడ మండలాల 24 గ్రామాలలో మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమానికి పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మొదటి రోజు శిక్షణలో బాగంగా హైదరాబాద్ రాజేంద్ర నగర్ లో శిక్షణ పొందిన కె. చంద్రశేఖర్ పైపులైన్ లీకేజీ, రిపేర్ మరియు రిపబ్లిక్ మెంట్ లపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు. యస్. డిప్యూటీ. ఈ ఈ మధుకుమార్, ఏ. ఈ. ఈ రమణయ్య, మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్, గ్రిడ్ ఏఈ నాగరాజు, నడికూడ, పరకాల మండలాల మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యం పట్ల విద్యార్థులు వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం



**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :**

మానసిక ఆరోగ్యం పట్ల పాఠశాల విద్యార్థులకు, కొడకండ్ల పిహెచ్సి సిబ్బందికి మంగళవారం జనగామ జిల్లా ఆసుపత్రి మానసిక వైద్యులు డాక్టర్. సిద్ధారెడ్డి ఆధ్వర్యంలో కొడకండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల, టిఎస్ ఆర్ఎస్ కొడకండ్ల బాలికల పాఠశాల, పిహెచ్సి సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్. హరికృష్ణ, సిహెచ్ఓ దయాకర్, ఎంపిహెచ్ఎ రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు ఆవు మృతి



**టేకుమట్ల సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి న్యూస్ :**

మండలంలోని ఆరేపల్లి గ్రామంలో కోరే ఎల్లయ్యకు చెందిన ఆవు మంగళవారం మధ్యాహ్నం కురిసిన వాన పిడుగుపాటుకు ఆవు మృతి చెందింది. కుటుంబ సభ్యులు ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# నేషనల్ హైవే పనుల దృష్ట్యా నేడు విద్యుత్ అంతరాయం...

**- టీజీ ఎన్పీడీసీఎల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ పి.అశోక్**

**హన్మకొండ, సెప్టెంబర్24(ప్రజా జ్యోతి):**

నేషనల్ హైవే పనులు జరుగుతున్నందున నేడు హసన్పర్తి మండలంలోని పెంబర్తి వ్యవసాయం ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలగనన్నట్లు టీజీ ఎన్పీడీసీఎల్ హసన్ పర్తి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ పి. అశోక్ తెలిపారు. పెంబర్తి వ్యవసాయ పీడర్ పరిధిలోని రైతులు, వినియోగదారులు సహకరించాలని అయన కోరారు.

# యువ టూరిజం క్లబ్ రిజిస్ట్రేషన్ లు త్వరగా పూర్తి చేయండి.

-జిల్లా కలెక్టర్ ప్రావిణ్య.

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి :**

జిల్లాలోని అన్ని విద్యా సంస్థల్లో సెప్టెంబర్ 27 లోగా యువ టూరిజం క్లబ్ రిజిస్ట్రేషన్ లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సూచించారు. హనుమకొండ జిల్లా టూరిజం ప్రమోషన్ కౌన్సిల్ సమావేశం మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. జిల్లా టూరిజం అధికారి యం. శివాజీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చెయ్యాలని అన్నారు. వంగర టూరిజం ప్రాజెక్టు పనులు పూర్తి చెయ్యాలని అధికారులకు సూచించారు. టూరిజం సెక్రటరీ ఆదేశాల ప్రకారం హై స్కూల్ చదువుతున్న విద్యార్థుల నుండి ఉన్నత విద్యా వరకు అన్ని విభాగాల్లో టూరిజం క్లబ్ లు ఏర్పాటు చెయ్యాలని జిల్లా విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా టూరిజం శాఖ అధికారి యం శివాజీ మాట్లాడుతూ జిల్లాలో ఏకో టూరిజం,ఇతర ప్రాజెక్టులు అటవీ శాఖ అధికారుల సమన్వయంతో ప్రాజెక్టులు పూర్తి



చేస్తామని తెలిపారు. టూరిజం క్లబ్ లు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లు కూడా పూర్తి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్,కేంద్ర పురావస్తు శాఖ అధికారి మల్లేశం,విద్యా శాఖ అధికారి వాసంతి, ఆర్టిసి మేనేజర్ ధరం సింగ్,టూరిజం డీ ఈ యం ధనరాజ్, ఇంటర్మీడియట్ బోర్డు అధికారి గోపాల్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుండి భిక్షపతి, నీటి పారుదల శాఖ నుండి రామ్మోహన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏచూరి సంస్మరణ సభ.





-సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగించాలి.

-ఆయన మరణం ఈ దేశానికి తీరని లోటు.

-ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి.

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి :**

కాకతీయ యూనివర్సిటీలోని కామర్స్ డిపార్ట్మెంటల్ సెమినార్ హాల్లో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షులు స్టాలిన్ అధ్యక్షతన ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా మాజీ అధ్యక్షులు సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభను నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల చక్రపాణి, మాజీ ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా నాయకులు యూనివర్సిటీ కాంట్రాక్టు లెక్చరెర్స్ గౌరవ అధ్యక్షులు అంజన్ రావు, కాకతీయ యూనివర్సిటీ లెక్చరర్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్ సిఐటియు కేయు కార్యదర్శి మెట్టు రవిలు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగించవలసిన ఆవశ్యకత ఎంతో ఉన్నదని, ఇప్పుడు దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక రాజకీయ సంక్షోభం నుండి బయటపడడానికి సోషలిజం ఒక్కటే శాస్త్రీయమైన పద్ధతి అని ఇలాంటి సమయంలో దేశంలోనే పెద్ద ఎత్తున కార్మిక కర్షక రంగానికి నాయకత్వం వహిస్తూ ప్రపంచ కమ్యూనిస్టు దేశాలను సమన్వయం చేస్తున్న సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి ఏచూరి మరణం ఈ దేశ ప్రజానీకానికి శ్రామిక వర్గానికి అలాగే అంతర్జాతీయ వాదానికి తీరనిలోటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, అనుష , సహాయ కార్యదర్శులు జస్వంత్, పరిమళ, కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు సాయి కిరణ్, నాయకులు కుమార్, సాయి, రాహుల్, కావ్య, ప్రవళిక, అనూష, శిరీష, సందీప్, రాజ్ కుమార్, ప్రదీప్, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# మంచినీటి సహాయకుల శిక్షణ..

-ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందించాలి.

-ఎమ్మెల్యే రేవూరి.

**ఆత్మకూరు, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి :**

ఆత్మకూర్ మండల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం దామెర మరియు ఆత్మకూరు మండలాల గ్రామ మంచినీటి సహాయకులకు సింగల్ పేజ్, 3 పేజ్ మోటార్లు, పానల్ బోర్డు మరియు ఎలక్ట్రికల్ ( విద్యుత్) పరికరాల మరమ్మతులు నిర్వహణపై శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇంటింటికి మిషన్ భగీరథ నీరు అందించేందుకు 40 లక్షల కోట్లు ఖర్చు చేసిన కూడా ప్రజలకు అందడం లేదన్నారు. ఒక్క ఆత్మకూరులోనే త్రాగునీరు అందించేందుకు నెలకు ?1,70,000 కరెంటు బిల్లు వస్తుందని ఎమ్మెల్యే విమర్శించారు. అందుకు అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలకు



స్వచ్ఛమైన తాగునీరు అందించి సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బీరం సుధాకర్ రెడ్డి, రాష్ట్ర ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత పర్వతగిరి రాజు, మాజీ ఎంపీపీ మార్కా సుమలత రజనీకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి కక్కర్ల రాధిక రాజు గౌడ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# పరకాల ఎక్సైజ్ స్టేషన్ లో వాహనాల వేలం.

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి :**

వివిధ కేసులలో పట్టుబడిన (16) ద్విచక్ర వాహనాలు బుధవారం ఉదయం 10.30 ని లకు పరకాలలోని ఎక్సైజ్ స్టేషన్ లో వేలం నిర్వహించబడుతుంది. ఆసక్తి ఉన్న వారు వాహనం ఎంవీ నిర్ణయించిన ధర పై 50% డిపాజిట్ గా చెల్లించి వేలంలో పరకాల ఎక్సైజ్ సీఐ తాతారావు కోరారు.

# బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా హనుమస్ తిరుపతిరెడ్డి నియామకం...

- నియామక పత్రం అందించిన బిజెపి జిల్లా అధ్యక్షులు రావు పద్మ

**హన్మకొండ, సెప్టెంబర్24(ప్రజా జ్యోతి):**

బీజేవైఎం హన్మకొండ జిల్లా అధికార ప్రతినిధిగా హనుమస్ తిరుపతిరెడ్డి నియామకం అయ్యారు. మంగళవారం బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ హనుమస్ తిరుపతిరెడ్డికి నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ జిల్లా అధికార



ప్రతినిధిగా తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను శక్తి వంచన లేకుండా పనిచేస్తానని అన్నారు.ఎల్లవేళలా పార్టీకి అందుబాటులో ఉంటానని, జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.తనకు సహకరించిన జిల్లా బిజెపి అధ్యక్షురాలు రావు పద్మ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్ ,రాష్ట్ర నాయకత్వానికి,జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా గంగపుత్ర బెస్త 14వ వార్షికోత్సవం..



**హన్మకొండ, సెప్టెంబర్24(ప్రజా జ్యోతి):**

గంగపుత్ర బెస్త 14వ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం మంగళవారం హన్మకొండ ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సభాధ్యక్షులు డోలి రాజలింగం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే మూట గోపాల్ హాజరై మాట్లాడుతూ ఇంత పెద్ద సొసైటీని విజయవంతంగా నిర్వహిస్తున్న కమిటీని అభినందించారు. గంగపుత్రుల కుటుంబ సభ్యులవారి పిల్లల భవిష్యత్తు అభివృద్ధి చెందాలని కొనియాడారు. గంగపుత్రుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేయాలని ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలిపారు.వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మల్లయ్య మాట్లాడుతూ గంగపుత్ర జాతి అభివృద్ధి కొరకు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. సభ్యులను నలుగురిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి మారేపల్లి రాజేందర్, ఏలుగు వెంకటేశ్వర్లు, పాక రామచందర్, డైరెక్టర్లు డి. మొగిలి, కే. సదానందం, టి. రాజేష్ కన్నా, అనిల్ రామ్మూర్తి, జి. సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# అర్జున్ ని అభినందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హన్మకొండ, సెప్టెంబర్24(ప్రజా జ్యోతి):**



ఇటీవలే యూరప్ లోని హంగేరి నగరంలో జరిగిన అంతర్జాతీయ చెస్ ఒలంపియాడ్లో హనుమకొండ పట్టణానికి చెందిన ఇరిగేసి శ్రీనివాస రావు జ్యోతి దంపతుల కుమారుడు చి. అర్జున్ (21) బంగారు పథకం సాధించడంతోపాటు చదరంగంలో ప్రపంచ ర్యాంకింగ్ లో 3వ స్థానంలో నిలువగా మంగళవారం చరవాణిలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాగిని రాజేందర్ రెడ్డి అభినందించారు.అతిపిన్న వయసులో హనుమకొండ నగరానికి మంచి గుర్తింపు తీసుకురావడం పట్ల మేము చాలా గర్వాపడుతున్నామని అన్నారు.దేశంలోనే హనుమకొండ పేరు తెలియనికి వారికి మీ ప్రతిభ వేదిక అవడం చాలా సంతోషంగా ఉందన్నారు.హనుమకొండ రాగానే ప్రత్యేకంగా వచ్చి కలుస్తా అని ఎమ్మెల్యే అర్జున్ కీ తెలిపారు. విద్యతో పాటుగా క్రీడా, సాంస్కృతిక రంగాల్లో పిల్లలను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అర్జున్ తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు.ఎమ్మెల్యే అభినందనలతో అర్జున్ ఆనందం వ్యక్తం చేశారు, చాలా బిజీగా ఉండే రాజేందర్ రెడ్డి ప్రత్యేకంగా ఫోన్ చేసి అభినందించడం తనకు సంతోషం కలిగిందని తెలిపారు.

# పరకాల పోలీస్ స్టేషను ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ.

-అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం.

-వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా.



**పరకాల, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి :**

పరకాల పోలీస్ స్టేషన్‌ను వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, రిసెప్షన్ , లాకప్, మెన్ బ్యారక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి వారి విధులకు సంబంధించిన సూచనలు చేశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎళ్లవేళలా ఫిర్యాదులు స్వీకరించడం, బాధితుల ఫిర్యాదుపై సత్వరంగా స్పందించి సేవలు అందించాలని చెప్పారు. గ్రామాలలో సీసీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్య పర్చాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ప్రజల భద్రత పోలీస్ బాధ్యత అని పోలీస్ పై ప్రజలకు గౌరవం పెరిగే విధంగా విధులు చేయాలనీ సూచించారు. పరకాల పోలీస్ పనితీరును సీపీ మెచ్చుకున్నాడు . వారి వెంట సెంట్రల్ జోన్ డీసీపీ పి.రవీందర్, సీఐ క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగించాలి

- ఆయన మరణం ఈ దేశానికి తీరనిలోటు
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి
- కేయూలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏచూరి సస్మరణ సభ

**హన్మకొండ, సెప్టెంబర్24(ప్రజా జ్యోతి):**



సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగించాలి అని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీలోని కామర్స్ డిపార్ట్మెంటల్ సెమినార్ హాల్లో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షులు స్టాలిన్ అధ్యక్షతన ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా మాజీ అధ్యక్షులు సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల చక్రపాణి, మాజీ ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా నాయకులు యూనివర్సిటీ కాంట్రాక్టు లెక్చరెర్స్ గౌరవ అధ్యక్షులు అంజన్ రావు, కాకతీయ యూనివర్సిటీ లెక్చరర్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్ సిఐటియు కేయు కార్యదర్శి మెట్టు రవి లు హాజరయ్యారు. అతిథులు సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం నర్సిరెడ్డి మాట్లాడుతూ సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగించవలసిన ఆవశ్యకత ఎంతో ఉన్నదని ఇప్పుడు దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక రాజకీయ సంక్షోభం నుండి బయటపడడానికి సోషలిజం ఒక్కటే శాస్త్రీయమైన పద్ధతి అని ఇలాంటి సమయంలో దేశంలోనే పెద్ద ఎత్తున కార్మిక కర్షక రంగానికి నాయకత్వం వహిస్తూ ప్రపంచ కమ్యూనిస్టు దేశాలను సమన్వయం చేస్తున్న సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి ఏచూరి మరణం ఈ దేశ ప్రజానీకానికి శ్రామిక వర్గానికి అలాగే అంతర్జాతీయ వాదానికి తీరనిలోటు అని అన్నారు. అనంతరం యూనివర్సిటీ లెక్చరర్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి ఏంతో అపర మేధావని ఆయన మరణం బాధాకరాణం అని అన్నారు.తన జీవిత కాలంలో సీతారాం ఏచూరి తో రెండు రోజులు గడిపే అవకాశం వచ్చిందని దానికి ఎంతో సంతోషిస్తున్నాను అని గుర్తుకు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, అనుష, సహాయ కార్యదర్శులు జస్వంత్, పరిమళ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు సాయి కిరణ్, నాయకులు కుమార్, సాయి, రాహుల్, కావ్య, ప్రవళిక, అనూష, శిరీష, సందీప్, రాజ్ కుమార్, ప్రదీప్, వివిధ విద్యార్ధి సంఘాల నాయకులు విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# మాటల ప్రభుత్వం కాదు - చేతల ప్రభుత్వం ఇది



- అర్హులకు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయి
- డిజిటల్ హెల్త్ కార్డు, రేషన్ కార్డుల పంపిణికి రంగం సిద్ధం
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**హనుమకొండ, సెప్టెంబర్24( ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతిమాట, ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే తిరుతామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజిపేట 47వ డివిజన్ బాలాజీ నగర్,భవాని నగర్ లలో 40లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. డివిజన్ లలో ప్రతి వార్డులలో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ ల నిర్మాణం పనులు చెప్పాడుతామని ఎమ్మెల్యే అన్నారు.మంజూరు చేసిన పనులను నిర్ణత సమయంలో పూర్తి నాణ్యత ప్రమాణాలు అమలుచేస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచమని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను,డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్నీ గుర్తు చేశారు.47వ డివిజన్ అభివృద్ధి పర్యటనలో భాగంగా శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడపిల్లల పెళ్లికి సహాయకంగా అందిస్తున్న కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్కులను స్థానిక డివిజన్ కీ చెందిన బద్వాత్ చిన్న, ఎడ్ల రామకృష్ణ, షేక్ ఆఫ్జల్ పాషా లకు రూ. 300,348ల విలువ గల చెక్కులను 3మంది లబ్ధిదారులకు అందించారు. రానున్న రోజుల్లో కళ్యాణ లక్ష్మీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటికి వచ్చి అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం కాజిపేట పరిధిలోని జూబ్లీ మార్కెట్ పరిసర ప్రాంతాలను సందర్శించారు. మార్కెట్ ఆవరణ సువిషాలంగా ఉన్నప్పటికీ చిరు వ్యాపారాలు రహదారి వేంట దుకాణాలను ఏర్పాటు చేయడం వలన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని వెంటనే సమస్య పరిసలష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

